




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం


: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 12 వెల: 8.00






NARAYANA'S LANDMARK VICTORY IN JEE MAIN 2025
TOP 1000 Ranks in Open Category
AIR 207
AIR 215
AIR 237
AIR 247
AIR 252
AIR 268
AIR 271
AIR 274
AIR 276
AIR 281
AIR 284
AIR 285
AIR 285
AIR 296
AIR 301
AIR 305
AIR 312
AIR 315
AIR 320
AIR 324
AIR 326
AIR 327
AIR 328
AIR 337
AIR 339
AIR 347
AIR 360
AIR 367
AIR 377
AIR 383
AIR 386
AIR 388
AIR 388
AIR 390
AIR 392
AIR 403
AIR 415
AIR 419
AIR 429
AIR 441
AIR 442
AIR 461
AIR 466
AIR 481
AIR 483
AIR 484
AIR 486
AIR 494
AIR 495
AIR 502
AIR 508
AIR 510
AIR 513
AIR 521
AIR 530
AIR 541
AIR 549
551
AIR 560
AIR 566
AIR 573
AIR 577
AIR 586
AIR 597
AIR 600
AIR 601
AIR 616
AIR 617
AIR 622
AIR 623
AIR 626
AIR 633
AIR 635
AIR 650
AIR 685
AIR 691
AIR 692
AIR 693
AIR 705
AIR 706
AIR 712
AIR 713
AIR 732
AIR 734
AIR 737
AIR 744
AIR 752
AIR 754
AIR 767
AIR 775
AIR 777
AIR 786
AIR 787
AIR 795
AIR 797
AIR 799
AIR 802
AIR 804
AIR 808
AIR 815
AIR 827
AIR 834
AIR 849
AIR 867
AIR 874
AIR 908
AIR 911
AIR 926
AIR 927
AIR 943
AIR 944
AIR 949
AIR 951
AIR 955
AIR 956
AIR 961
AIR 972
AIR 978
AIR 980
AIR 989
NARAYANITES RULE
ALL CATEGORY RANKS IN 2025
13 Ranks in Top 10
99 Ranks in Top 100
625 Ranks in Top 1000
TOTAL NO. OF SELECTIONS 22315
SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS
Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice
Toll Free: 1800 102 3344
#YourDreamsAreOurDreams
www.narayanagroup.com
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు
31 ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు
95 ర్యాంకులు

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 12 వెల: 8.00




# విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ కరవు

పల్లాపు నాగమణీంద్ర

ప్రతి ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్లు తీసుకుంటాయి. తమ కాలేజి గుర్తింపు ఉందని చెబుతారు. ఒకవేళ ఎవరైనా ఇంటర్ బోర్డులో గుర్తింపులేదని గుర్తు చేస్తే తమకు గుర్తింపు వస్తుందని కొంచెం ఆలస్యం అవుతుందని చెబుతారు. తరువాత ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలోరాష్ట్ర వ్యాప్తంగా ఉన్నకాలేజీ యాజమాన్యాలుప్రభుత్వం దగ్గరికి వెళ్లిఅనుమతి తెచ్చుకుంటున్నాయి. కొన్నికార్పొరేట్ కాలేజీలకు నాలుగు బ్రాంచ్‌లకు అనుమతి ఉన్నప్పటికీ 6 నుంచి 8 బ్రాంచ్‌లను కొనసాగిస్తున్నారు. వారి కార్పొరేట్ కాలేజీల్లో చదివించి వార్షికపరీక్షలను మాత్రం గుర్తింపు ఉన్నఏదో ఒక అనామకకాలేజీ నుంచి రాయిస్తున్నారు. ఈవిషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో వసూలు చేస్తున్న ఫీజులను అయితే పేద,మధ్యతరగతి వారు భరించ లేని పరిస్థితుల్లోఉంటున్నాయి. సాధారణంగా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఏడాదికి రూ. లక్షనుంచి రూ. 4.50 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. రెసిడెన్షియల్ లేకుండా కేవలం డే స్కాలర్‌గా కొనసాగే కాలేజీల్లో రూ.లక్షవరకు వసూలు చేస్తుండగా రెసిడెన్షియల్ విధానంలో కొనసాగే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అయితే ఏకంగా రూ. 4.50లక్షల వరకు వసూలు చేస్తున్నారు. వాటిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీవోఈ) బ్రాంచ్‌లనీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ అని,నీట్ అని,ఐఐటీ ఫౌండేషన్ అనేపేర్లతోకొనసాగిస్తూ లక్షలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేస్తున్నారు. వాస్తవంగా అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజును మొదటిసంవత్సరం వారికి రూ.1960కాగా ద్వితీయ సంవత్సరం వారికి రూ.1990వసూలు చేయాలి.కానీ ఏప్రైవేటు, కార్పొరేట్ కాలేజీ కూడా ఈఫీజులను వసూలు చేయని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను భేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థలను కట్టడి చేయాల్సిన పర్యవేక్షణా అధికారులు సక్రమంగా వ్యవహరించకపోవడం మూలంగానే ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతోపాటు వివిధ ఎన్‌జీవో సంఘాలు విమర్శిస్తున్నాయి. గుర్తింపు లేకుండానే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ కొనసాగుతున్నప్పటికీ వాటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రైవేటు పాఠశాలలను స్థాపించడానికి అనుమతించిన తరువాత వాటికి గుర్తింపును ఇస్తేనే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్లను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గుర్తింపు రాకముందు నుంచేఅడ్మిషన్లను తీసుకుని పాఠశాలలను కొనసాగిస్తున్నారు. తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు లేకున్నప్పటికీ పలు ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌తోపాటు జూనియర్ కాలేజీలు సైతం గుర్తింపు లేకుండానే కొనసాగుతున్నాయి. అయితే ప్రైవేటు స్కూల్స్‌కి గుర్తింపు లేకున్నప్పటికీ అడ్మిషన్లను తీసుకుంటూ తమకు గుర్తింపు ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయనే విమర్శలున్నాయి. పలు విద్యార్థి సంఘాలు కూడా గుర్తింపు లేని ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో గుర్తింపు లేని స్కూల్స్ సుమారు 4వేల నుంచి 5వేల ఉంటాయనేఅంచనా. వాటిలో ఎక్కువగా హైదరాబాద్‌లోనే సుమారుగా 1500 వరకు ఉంటాయని అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌గుర్తింపు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటాయి. అయితే వాటికి పాఠశాల విద్యాశాఖ గుర్తింపు ఇవ్వక ముందే అడ్మిషన్లను తీసుకుంటున్నారు. దీంతో పాఠశాల కొనసాగుతూనే ఉంటుంది. ఆ తరువాత ఎప్పుడో గుర్తింపు వస్తుంటుంది. అలా గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పాఠశాలలు ఏమిటనేది డీఈవోలకు, ఎంఈవోలకు తెలుసు. గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకుంటున్న విషయం సైతం ఎంఈవో, డీఈవోలకు తెలిసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాలు.. అధికారులు మిలాఖత్ కావడం వల్లనే ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే గుర్తింపు లేని పాఠశాలలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 42,901 ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో సుమారు 28వేలవరకు ప్రభుత్వ స్కూల్స్ ఉండగా.. మిగిలిన 12వేలకు పైగా ప్రైవేటు పాఠశాలలు ఉంటాయి.



ఇవన్నీ గుర్తింపు పొందిన పాఠశాలలు. 1వ తరగతి నుంచి 7వ తరగతివరకు గుర్తింపు ఇచ్చే అధికారం జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో)కి ఉంటుంది. 8వ తరగతి వరకు గుర్తింపును ఇవ్వాలంటే రీజినల్ జాయింట్ డైరక్టర్(ఆర్‌జేడీ)కి అధికారం ఉంటుంది. ఇక 10వ తరగతి వరకు అనుమతి ఇవ్వాలంటే ప్రభుత్వం(పాఠశాల విద్య డైరక్టర్, కమిషనర్)కి అధికారం ఉంటుంది. హైదరాబాద్ మినహా జిల్లాల్లో మొదటి 1 నుంచి 7వ తరగతి వరకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటారు. అయితే మొదటి సంవత్సరం అనుమతి రాకపోయినప్పటికీ వారు అడ్మిషన్లను తీసుకుంటారు. ఎందుకంటే 7వ తరగతి వరకు వారికి కామన్ బోర్డు పరీక్షలు ఉండవు కాబట్టి.. అడ్మిషన్లను తీసుకుంటారు. ఒకటి, రెండు సంవత్సరాలు గడిచిన తరువాత అధికారులను ఏదోరకంగా మభ్యపెట్టి గుర్తింపును తెచ్చుకుంటారు. ఆ తరువాత 7నుంచి 10వ తరగతి వరకు అప్‌గ్రేడషన్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. అలా దరఖాస్తు చేసుకొని మరో ఏడాది, రెండేళ్లల్లో వారి స్కూల్‌లోని పిల్లలు 10వ తరగతిలోకి వచ్చేనాటికి పూర్తి స్థాయిలో 10వ తరగతి వరకు గుర్తింపును తీసుకుంటారు. ఇక హైదరాబాద్‌లో ఎక్కువగా 10వ తరగతి వరకు అనుమతి కోసం ప్రైవేటుస్కూల్స్ దరఖాస్తు చేసుకుంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటిలో వెంటనే గుర్తింపు వచ్చేది కార్పొరేట్ స్కూల్స్‌కి, పెద్దస్థాయిలో స్కూల్‌ను ఎస్టాబిష్ చేసే వారికి గుర్తింపు వెంటనే వస్తుంది. మిగిలిన వాటికి ఏడాది లోపు. ఒక్కోసారి స్కూల్ ప్రారంభించిన తరువాత రెండో సంవత్సరంలో గుర్తింపు లభిస్తున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. హైదరాబాద్‌లో ప్రతి ఏడాది కూడా సుమారు 400 నుంచి 500 వరకు కొత్తగా ప్రైవేటుస్కూల్స్ అనుమతికోసం దరఖాస్తు చేసుకుంటూ ఉంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటన్నింటికీ అదేఏడాదిలో అనుమతి లభించదు.కానీ స్కూల్ ప్రారంభించుకోవడానికి వారికి పర్మిషన్ ఇస్తారు. పర్మిషన్ ఇవ్వడం వేరు. పాఠశాలకు గుర్తింపు ఇవ్వడం వేరు. కానీ పాఠశాలలను ప్రారంభించే యాజమాన్యాలు మాత్రం మాకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని చెప్పి స్కూల్‌ను ప్రారంభించి అడ్మిషన్లను తీసుకుంటూ ఉంటారు. ఇలా పర్మిషన్ లేకుండా కొనసాగే స్కూల్స్ వివరాలను ఒకరకంగా చెప్పాలంటే పాఠశాల విద్యాశాఖ అధికారుల దగ్గరకూడా పూర్తిస్థాయిలో ఉండకపోవచ్చనే అనుమానాలను పలుసంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఏడాదికూడా 10వ తరగతిలో అనుమతి ఇవ్వాలని పరీక్షలకు ముందు పాఠశాల విద్యాశాఖకు దరఖాస్తులు వస్తుంటాయి. వాటిని పరిశీలించి విద్యార్థులు భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వారిని 10వ తరగతి పరీక్షలకు అనుమతిస్తూ ఉంటారు. ఇలాంటి ఘటనలు ప్రతిఏడాది జరుగుతుంటాయి. అయితే ఒక్కోఏడాది వాటి సంఖ్య మారుతూ ఉంటుంది.

2025-26లో కొత్తగా పాఠశాలలను ప్రారంభించడానికి అనుమతించాలని కోరుతూ సుమారు 500వరకు దరఖాస్తులు వచ్చినట్టు ఉన్నతాధికారులు చెప్పారు. ప్రైవేటు స్కూల్ కొత్తగా ప్రారంభించాలంటే ఉండాల్సిన మౌలిక వసతులు, ప్లేగ్రౌండ్‌తో పాటు టీచర్లు, బోధనేతర సిబ్బంది, భవనాలు తదితర వాటిన్నింటిని పరిశీలించాల్సి ఉంటుంది. పాఠశాల ప్రారంభించే సమయంలో ప్లేగ్రౌండ్‌ను ఎక్కడో చూపిస్తారు.. కానీ పిల్లలను అక్కడికిఒక్కరోజూ కూడా తీసుకెళ్లని పరిస్థితిఉంటుంది. అయినప్పటికీ అధికారులు పాఠశాలకు గుర్తింపును ఇస్తుంటారు. ఇక పాఠశాల ప్రారంభించిన తరువాత ఫీజుల విషయంలోనూ ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహారిస్తుంటారు. ఒక్కోస్కూల్ ఒక్కోరకంగా ఫీజులను వసూలు చేస్తారు. బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైనఫీజు, ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైన ఫీజుకార్పొరేట్, ఇంటర్నేషనల్, ఇంటిగ్రేటెడ్, ఫౌండేషన్ స్కూల్స్‌లో మరోరకమైన ఫీజులుంటాయి. ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ తమ నివేదికలను సమర్పించగా కమిటీప్రతి పాదనల మేరకు ఫీజులపై చట్టం చేయాలనే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టుఇప్పటికే ప్రకటించింది. అయితే వచ్చేవిద్యా సంవత్సరం2025-26 విద్యా సంవత్సరంలోనైనా ఫీజుల చట్టం వస్తుందా? లేదా?అనే అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల పరిస్థితి మరోరకంగా ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇంటర్‌బోర్డు అనుమతి కోసం ప్రైవేటు, కార్పొ రేట్ కాలేజీలు దరఖాస్తు చేసుకుంటాయి. ప్రతిఏడాదిసుమారు 1500 నుంచి 1700వరకు గుర్తింపుకోసం దరఖాస్తు చేసుకుంటాయి.ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో పలు సర్టిఫికెట్లను సమర్పించాల్సిఉంటుంది. ప్రభుత్వం (ఇంటర్‌బోర్డు) సూచించిన అన్నిరకాల పత్రాలను సమర్పిస్తేనే ఇంటర్ బోర్డుప్రైవేటు,కార్పొరేట్ కాలేజీలకు గుర్తింపును ఇస్తుంది. అయితే గత నాలుగేళ్లుగా ఫైర్‌ఎన్‌వోసీ లేకపోవడంతో సుమారు 450ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ఇంటర్‌బోర్డు అనుమతి ఇవ్వడంలేదు. దీంతో కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వం దగ్గరకువెళ్తుండటంతో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకొని వారికి అనుమతి వస్తున్నారు. గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ●

# అంతుబట్టని వ్యూహం

ఎ.వి.వి ప్రసాద్

తమిళనాడు

దక్షిణాది రాష్ట్రాల్లో ఇటీవలి కాలంలో తమిళనాడు ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. మరీ ముఖ్యంగా డిఎంకె ఆధ్వర్యంలోని స్టాలిన్‌ప్రభుత్వం కేంద్రంపై ఒంటికాలిపై లేస్తోంది. నీట్ అమలుపైనా, త్రిభాషా సూత్రం అమలుపైనా, నియోజకవర్గాల పునర్విభజన అంశంలోను కేంద్రంపట్ల స్టాలిన్ తీవ్రవ్యతిరేకతతో ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని పరిరక్షించుకనేందుకు ఏకంగా ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసారు.గతంలో అంటే తన తండ్రి ఎం కరుణానిధి కాలంలో కూడా ఇలాగే కమిషన్లు వేసారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పెత్తనంపెరుగుతోందని, అదితమిళనాడుపై పెత్తనం ఎంతమాత్రం వీలుకాదని తెగేసి చెపుతున్న స్టాలిన్ తమిళనాడుకు స్వయంప్రతిపత్తిని సాధించే దిశగా అడుగులువేసారు. రాష్ట్రాల హక్కులను ప్రస్తుత కేంద్రం హరించివేసే పరిస్థితులు అలుముకున్నాయని స్టాలిన్ హెచ్చరించారు. రాజ్యాంగంలోనినిబంధనలు పునఃసమీక్షించాలని కేంద్ర రాష్ట్ర సంబంధాలపై అమలులో ఉన్న విధానాలు చట్టాల సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావిస్తున్నారు. కేంద్రరాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలే కాని ఒకరిపై ఒకరు పెత్తనం ఆధిపత్యం చెలాయిస్తే రాష్ట్రాల హక్కులు నిర్వీర్యమైపోతాయన్న భావన ఆయన వ్యక్తం చేస్తున్నారు.దీనివల్ల కేంద్రరాష్ట్రాల మధ్య సమతూకం దెబ్బతింటున్నదని ఆందోళనఆయనలో కనిపించింది. 1969లో కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో జస్టిస్ రాజమన్నార్ అధ్యక్షతన కమిటీవేసారు. ఇలా 1983లోజస్టిస్ రంజిత్‌సింగ్ సర్కారియా కమిషన్, 2007లో జస్టిస్ మదన్‌మోహన్ పూంచీ కమిషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై అధ్యయనం చేసి సిఫారసులు చేసాయి.ఇప్పుడు స్టాలిన్‌కూడా తన తండ్రిబాటలోనే నడిచారు. కేవలం ఇదొక్కటే కాదు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవితో ఉన్నఅభిప్రాయబేధాలు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గవర్నర్‌కు పంపించిన పది బిల్లులను పెండింగ్‌లో ఉంచడంపై ఆయన తీవ్రంగా విభేదిస్తున్నారు. ఇదే విషయమై సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన స్టాలిన్ సర్కారుకు భారీఊరట లభించిందనే చెప్పాలి. రాష్ట్రపతికి పంపించిన గవర్నర్ బిల్లులను మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని, లేదంటే వాటిని ఆమోదించినట్లుగానే పరిగణించాల్సి ఉంటుందని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు ప్రతిఅందిన వెంటనే గవర్నర్‌వద్దపెండింగ్‌లో ఉన్న పది బిల్లులపై స్టాలిన్ సర్కారు గజిట్ నోటిఫికేషన్ జారీచేసి చట్టరూపంలోకి తెచ్చేసింది. బహుశా దేశచరిత్రలో గవర్నర్ ఆమోదం



స్టాలిన్

లేకుండా బిల్లులను చట్టరూపంలోకి తెచ్చిన ఘనట స్టాలిన్‌దే కావచ్చు. నిజానికి ఈ పది బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపించినా గవర్నర్ ఆమోదం తెలపకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం అది చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చింది. వాటికి గవర్నర్ ఆమోదం లభించినట్లుగానే పరిగణిస్తున్నట్లు పేర్కొంటూ రాజ్యాంగంలోని 142 అధికరణం కింద తనకు సంక్రమించిన విశేషాధికారాలతో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. తీర్పు ప్రతి అందుబాటులోకి వచ్చిన వెంటనే స్టాలిన్ ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. సుప్రీం తీర్పు ఆధారంగానే వాటికి చట్టరూపం కల్పిస్తున్నట్లు కూడా వివరించింది. వీటిలో తమిళనాడు వర్సిటీలు, ఫిషరీస్ వర్సిటీ, వైస్‌ఛాన్సలర్ల బిల్లులు వంటి కీలక బిల్లులు ఉన్నాయి. స్టాలిన్‌సర్కారు ఈ అంశంలో సఫలీకృతం అయిందనే చెప్పాలి.ఇక పునర్విభజన అంశానికివస్తే మొత్తం బిజెపి యేతర రాష్ట్రాలను ఏకంచేసే పనిలోపడ్డారు స్టాలిన్. ఇందుకోసం ఒక సమావేశమే నిర్వహించారు. ప్రత్యేకించి ఒక న్యాయకమిషన్‌నే ఏర్పాటు చేసి అందుకు తగినట్లుగా సూచనలు తీసుకునేందుకు నిర్ణయించారు. సమావేశానికి బిజెపి యేతర పార్టీల సీఎంలు, నాయకులు పలువురు రావడం స్టాలిన్‌కు మరింత బలం పెంచింది. కుటుంబ నియంత్రణ పాటించడంవల్ల దక్షిణాది లో జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే నియోజకవర్గాలు తగ్గిపోతాయని, తద్వారా పార్లమెంటులో దక్షిణాదిరాష్ట్రాల ప్రాతినిధ్యం కూడా తగ్గుతుందని, ఆపై కేంద్రం తన ఇష్టానుసారం వ్యవహరించే వీలు మనమే కల్పించినట్లవుతుందని స్టాలిన్ వాదించారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరక్కుండా మనమే పోరాడాలంటూ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. ఇలా వరుసవెంబడి కేంద్రంపై పోరాడుతున్న స్టాలిన్‌రాజకీయ వ్యూహాన్ని ఎవ్వరూ అంచనా వేయలేకుండా ఉన్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు రానున్న తమిళనాడులో మళ్లీ డిఎంకె పాలనాపగ్గాలు చేపట్టేవిధంగా ఆయన తన నాయకత్వ పటిమను చూపిస్తున్నారనేది వాస్తవం. అందుకోసం ఇప్పటి నుంచే ప్రజల్లో తన స్థానం సుస్థిరపరుచుకునేందుకు కొత్తకొత్త వ్యూహాలన్నీ అమలు చేస్తున్నారు. ఎఐఎడిఎంకె బిజెపితో పొత్తులు పెట్టుకోవడంపైనా ఆయన విమర్శలు గుప్పించారు. తమిళనాడులో వచ్చే ఎన్నికల్లో బిజెపి ఎఐఎడిఎంకెతో కలిసి పోటీ చేస్తుందని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వమే ఏర్పాటు ఖాయంఅన్న అమిత్ షా వ్యాఖ్యలకు కౌంటర్‌ఇస్తూ దేశంలో ఎక్కడైనా షా వ్యూహం చెల్లుబాటవుతుందేమోకాని తమిళనాడులో ఏ షా వచ్చినా చెల్లుబాటు కాబోదని, మళ్లీ అధికారంలోకి వచ్చేది కూడా డిఎంకె పార్టీయేనంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేసారు. ఇలా చెప్పుకుంటూ పోతుంటే స్టాలిన్ ఎన్నికల కోసం కేంద్రంపై నిత్యం పోరాటంచేస్తున్నట్లుగా అంతుబట్టని వ్యూహంతో వెళుతున్నారని స్పష్టం అవుతోంది. అయితే ఇలా కేంద్రంపై దూకుడు ప్రదర్శించిన రాష్ట్రాలు గడ్డుపరిస్థితులు ఎదుర్కొన్న సందర్భాలు చరిత్రలో లేకపోలేదు. గత అనుభవాలను పరిగణనలోనికి తీసుకుని స్టాలిన్ ముందుకు వెళితే ఆయన అనుకుంటున్నట్లు మళ్లీ అధికారం ఆయనే చేపట్టవచ్చునేమో. ●

# అంతర్యుద్ధంతో అట్టుడికిపోతున్న సూడాన్

గన్ని మోహన్

సూడాన్


ఆఫ్రికా ఖండంలోని ఈశాన్య ప్రాంతంలో ఉన్న అతిచిన్న పేద దేశంలో అంతర్యుద్ధం రగులుతోంది. రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ దేశంలోని అంతర్యుద్ధం రెండు వర్గాల మధ్య కాకుండా రెండు గ్రూపుల మధ్య పోరుగా మారుతోంది. ఐదుకోట్ల జనాభా ఉన్నఈ చిన్నదేశం వాస్తవవానికి ప్రపంచంలోని పేదదేశాల్లో ఒకటి. ఈజిప్టు, లిబియా, ఛాద్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణసూడాన్, ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న ఈ దేశంలో మిలిటరీ కమాండెంట్‌కు రెబెల్ గ్రూపులకు మధ్య నడుస్తున్న పోరులో అమాయక పౌరులు చనిపోతున్నారు. గడచిన రెండేళ్లుగా జరుగుతున్న ఈ పోరులో మొత్తం 29,600 మందికిపైగా చనిపోయారు. 2023 ఏప్రిల్‌నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న ఈపోరు ఏ దశగాసాగుతుందన్నది అంతుబట్టకుండాఉంది. ఈ దాడుల వల్ల సుమారు కోటి 30లక్షల మందికి పైగాపౌరులు సూడాన్‌ను వదిలిపోరుగు దేశాలకు వలసలు వెళ్లిపోయారు. తాజాగా గడచిన రెండు రోజుల్లోనే 300 మందికిపైగా పౌరులు మరణించినట్లు ఐక్య రాజ్యసమితి ధృవీకరించింది. ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు డార్ఫర్‌ప్రాంతంలోని జామ్జమ్, అబూషాక్ శిబిరాలపై దాడులు చేసాయి.మృతుల్లో పది మంది అంతర్జాతీయ పునరావాస సాయం కేంద్రానికి సంబంధించినవారు కూడా ఉన్నారు. ఈ శిబిరాల్లో జరిగినకాల్పుల్లో చనిపోయిన వారిలో 23 మంది చిన్నారులు కూడా ఉన్నారు. ఆర్‌ఎస్‌ఎఫ్ దాడుల కారణంగా ఒక్క ఈవారంలోనే 80వేల కుటుంబాలు తరలివెళ్లిపోయాయి. సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్‌బుర్హాన్, ఆర్‌ఎస్‌ఎఫ్ కమాండర్ మహ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణతో ప్రారంభమైన ఈ అంతర్యుద్ధానికి ఇప్పట్లో ముగింపు ఎక్కడా కనిపించడంలేదు. ఒకదశలో రెబెల్‌గ్రూప్ రాజధాని ఖర్టూమ్‌ను కూడా అదుపులోకి తీసుకుంది. అయితే ఆర్మీ తిరిగి పట్టుబిగించడంతో ఖర్టూమ్‌ను తిరిగి స్వాధీనం చేసుకోగలిగింది. వాస్తవానికి ఆఫ్రికా దేశాల్లో తరచూ ఈ అంతర్యుద్ధాలు మామూలే. మిలిటరీ తిరుగుబాట్లు ఈదేశాల్లో సర్వసాధారణం. కేవలం పదవీకాంక్ష ప్రబలిపోతుండటం వల్లనే ఇలా తిరుగుబాటు ధోరణి ప్రబలిపోతున్నదని చెప్పవచ్చు. ఇప్పటికీ ఎరిత్రియా, ఇథియోపియా, దక్షిణసూడాన్ దేశాల్లో ఇదే పరిస్థితి. కేవలం ఆధిపత్యంకోసమే జరుగుతున్నఈయుద్ధం రానురాను రక్తపాతం సృష్టిస్తోంది. గతంలో 2018/ 19లో ఇలాగే జరిగిన తిరుగుబాటుతో ఆనాటి అధ్యక్షుడు ఓమర్ అల్ బషీర్‌ను గద్దె దించి అప్పటినుంచి సైనికపాలనకు శ్రీకారం చుట్టారు. ఆర్మీ లోని అబ్దేల్ ఫట్టా అల్ బుర్హాన్



అబ్దుల్‌ఫత్తే


బాధ్యతలుచేపట్టి పాలన సాగిస్తున్నారు. ఇదేప్రభుత్వంలో కొనసాగిన ఆర్‌ఎస్‌ఎఫ్ మహమ్మద్ హాందాన్ హెడిటి డగాలో అబ్దేల్ ఫత్తాపై తిరుగుబాటు ప్రకటించారు. దీనితో సూడాన్ సాయుధశక్తులు ఎస్ ఎఫ్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ ఆర్‌ఎస్‌ఎఫ్‌లు ఒకరిపై ఒకరు తలపడుతూ వస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి ఆహారం, హెల్త్, ఛైల్డ్‌కేర్‌వంటి కీలక రంగాల్లో సేవలందిస్తున్నారు. వీరిపైనా ఆర్మీ, ఇటు తిరుగు బాటుదళం రెండూకూడా ఆంక్షలు ప్రకటించడంతో ప్రజలకు సాయంఅందడంలేదు. నిజానికి 2023 అక్టోబరులో మాజీ ప్రధాని అబ్దల్లా హాందోక్ నేతృత్వంలో ఒక కేర్ టేకర్ ప్రభుత్వం ఏర్పడింది. తఖద్దమ్‌గా పిలుస్తున్న ప్రభుత్వం ముందు తటస్తంగానే వ్యవహరించినప్పటికీ ఆ తర్వాత ఆర్‌ఎస్‌ఎఫ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నదన్న ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో తిరిగి యధాస్థితికే రావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. లక్షలాది కుటుంబాలు పొరుగు దేశాలకు వలసలు పోతున్నారు. రెబెల్‌గా మారిన ఆర్‌ఎస్‌ఎఫ్ తాము సమాంతర ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. తమకు పట్టు ఉన్నప్రాంతాల్లో ప్రజామోదయోగ్య పాలన అందిస్తామంటూ ఆర్‌ఎస్‌ఎఫ్ అధినేత డాగోలా చెపుతూ వచ్చారు. తకద్దమ్‌లోని కొందరు వచ్చి ఈ ఆర్‌ఎస్‌ఎఫ్ ప్రభుత్వంలో కలిసిపోయారు. మాజీ ప్రధాని ఏర్పాటుచేసిన తకద్దమ్ మాత్రం ఈ సమాంతర ప్రభుత్వాన్ని తాము గుర్తించడంలేదని, తీవ్రంగా వ్యతిరేకించింది. దేశభవిష్యత్తు దృష్ట్యా ఈ అంతర్యుద్ధం ముగించాలని, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన ప్రణాళికలతో ముందుకువెళ్లాలని సివిల్ సొసైటీగ్రూపులు పేర్కొంటున్నాయి. ఇప్పటికీ మిలిటరీ ఆంక్షల మధ్యనే సూడాన్‌ప్రజలు జీవిస్తున్నారు. కేవలంఆధిపత్యం కోసంసూడాన్‌లో అమాయక పౌరులు బలయిపోతున్నారు. వందలకు వందలమంది శిబిరాల్లోనే చనిపోతున్నారు. అటు మిలిటరీ, ఇటు ర్యాపిడ్‌సపోర్టు ఫోర్సెస్ మధ్య జరుగుతున్న ఈ ఆధిపత్యపోరు సూడాన్ భవిష్యత్తును నాశనం చేస్తున్నదన్న భయాలు ఆదేశ ప్రజలను పీడిస్తున్నాయి. ఇప్పటికే అబై ప్రాంతంకోసం దక్షిణసూడాన్, సూడాన్ దేశాలు అలుపెరుగని పోరాటంచేస్తున్నాయి. సాయుధ గ్రూపులు గ్రామస్తులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో సుమారు 55మంది చనిపోవడం మరో 65మంది గాయపడటం జరిగింది. వీరిలో ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళ సభ్యులు కూడా ఉన్నారు. తెగలమధ్య ఈ ప్రాంతంలో జరుగుతున్నదాడులు మామూలైపోయిందని ఆప్రాంత నాయకులు చెపుతున్నారు. రానురాను సూడాన్ పరిస్థితి చూస్తుంటే ఇపుడు మరో ఉక్రెయిన్ మాదిరిగా తయారైంది. రెండేళ్ల నుంచి జరుగుతున్న ఈ యుద్ధానికి ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. అటు రెబెల్‌గ్రూపు, ఇటు మిలిటరీప్రభుత్వం రెండూకూడా భీష్మించుకుని కూర్చున్నాయి. దీనితో ఈ రెండుగ్రూపుల మధ్య ఇప్పుడు అమాయక పౌరులు బలయిపోతున్నారు.ఇప్పటికైనా ఐక్యరాజ్యసమితి,అమెరికా, చైనా, రష్యా ఫ్రాన్స్‌లాంటి అగ్రరాజ్యాలు సూడాన్ పరిస్థితిని పరిశీలించి జోక్యంచేసుకుని నయాన్నోభయాన్నో ఈఅంతర్యుద్ధానికి ముగింపు చెప్పకపోతే ప్రపంచ చిత్రపటంలో సూడాన్ అంతరించిపోయేప్రమాదం కూడాలేకపోలేదు. ●

# ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం నేతిబీరకాయలో నెయ్యిలాంటిదే!



డాక్టర్ నీలం సంపత్

భారత రాజ్యాంగ నిబంధనల ననుసరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో భాగంగా యూనిటరీ, ఫెడరల్ స్వభావంతో కొనసాగుతున్న మన దేశంలో కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ ఐదేళ్లకోసారి సార్వత్రిక ఎన్నికలు జరిగే క్రమంలో వయోజనులైన ఈదేశ ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకోబడి ఎన్నికల యజ్ఞంలో పాలు పంచుకుని తమను పాలించే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం బహిరంగ రహస్యమే. ఈక్రమంలో సదరు చట్టసభల్లో మెజార్టీ ప్రతినిధులను కలిగివున్న రాజకీయ పార్టీ లేదా వివిధ రాజకీయ పార్టీల సంకీర్ణ సమూహం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఎన్నికల కమిషన్ నియమాలననుసరించి అనివార్యంగా జరిగే ఓ రాజ్యాంగ ప్రక్రియగా భావించక తప్పదు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఏ రాజకీయ పార్టీయైనా ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తర్వాత ఓ రాజకీయ పార్టీగా తమ పార్టీ ప్రయోజనాల పరిరక్షణ కోసం కాకుండా అధికార, విపక్ష పార్టీలనే తేడా లేకుండా రాష్ట్రం లేదా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషిచేయాల్సిందే. ప్రజాస్వామ్య స్ఫూర్తితోడుగా చట్ట సభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయ పార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్ట సభల లోపలా,బయటా రాజ్యాంగ సంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్ట సభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలోవున్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ,అవసరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడాల్సిందే.ప్రజాస్వామ్య ఫలాలు లాభానుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధాన పరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార పక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాల నిష్పక్షపాత అమలు కోసం అధికార పక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షం కూడ అంతే అవసరమని చెప్పక తప్పదు. బ్రిటిష్ మాజీ ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్ గారన్నట్లు ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం ఆచరణలో నియంతృత్వంగా మారే ప్రమాదముందని చెప్పక తప్పదు. డెబ్భై ఐదుసంవత్సరాల స్వతంత్ర భారతంలో కేంద్రంలో సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతో పాటు జనతా పార్టీగానీ, వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటైన సంకీర్ణాల సమూహాలైన యూ.పి.ఏ,నేషనల్ ఫ్రంట్‌లు అధికారంలో కొనసాగినప్పుడు అధికారంలో,విపక్షంలో విజ్ఞులైన రాజకీయ నాయకులు ఆసీనులై ఎంతో హుందాగా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అవసరమైన అనేక చట్టాలను,విధానాలను అత్యంత లోతైన చర్చల ద్వారా రూపొందించి అమలు పరచడానికి కృషి చేసేవారు. ఈ నేపథ్యంలో అత్యంత సంవేదనాశీలమైన విదేశీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలో వున్నా అధికార పక్షం,విపక్షమనే బేషజాలకు వెళ్లకుండా రాజనీతి కోవిదుడూ,అత్యంత సమర్థుడైన నేత యైన అటల్ బిహారీ వాజ్‌పాయ్ లాంటి ప్రతిపక్ష నేత సేవలను ఉపయోగించుకొని గౌరవించిన సందర్భాలూ వున్నాయనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. గతంలో సభా సాంప్రదాయాలను త్రికరణశుద్ధిగా గౌరవిస్తూ అధికార విపక్షాల మధ్య అర్థవంతమైన ఎత్తి పొడుపులతో, దిమ్మ తిరిగే వ్యంగ్యాస్త్రాలతో కొనసాగిన భారత పార్లమెంట్‌లోని ఉభయసభల నిర్వహణ సరళి ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో పలు సందర్భాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా కొనసాగిన వైనం బహిరంగ రహస్యమే. ప్రతిపక్షం గొంతు నొక్కడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం కాదా? శాశ్వత రాజ్యాధికారమే పరమావధిగా కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ వైకుంఠపాళి ఆడుతున్న పాలకులు గత పదేళ్ల కాలం నుండి పార్లమెంట్‌లో తమ పార్టీకున్న బ్రూట్ మెజార్టీతో సభలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల గొంతు నొక్కుతున్న వైనం విజ్ఞులైన పార్లమెంటేరియన్లకు విస్తుగొలు



పుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ కుంభకోణంతో దేశంలో అదానీ ఆస్తుల అక్రమ పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్న ఓ మహిళా పార్లమెంట్ సభ్యురాలిని ఏ ఆధారాలు లేకుండానే అదానీ అక్రమ ఆస్తుల పెంపుదలపై అతని వ్యాపార శతృవుల నుండి ప్రశ్నించడానికి ప్రతిఫలం తీసుకుందనే కుట్ర పూరిత ఆరోపణలతో ఆమెను పార్ల మెంట్ నుండి బహిష్కరించడం,మహిళా రెజ్లర్ల పై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి లైంగికదాడుల ఆరోపణలు,మణిపూర్ మారణహోమం, సాక్షాత్తు భారత పార్లమెంట్ పై గ్యాస్ క్యాన్లతో జరిగిన దాడి కలకలం,అందులోపాలుపంచుకున్న విద్రోహ శక్తులు అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కార్యాలయం జారీచేసిన పాస్‌ల ద్వారానే పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడం లాంటి అనేక దురదృష్టకర సంఘటనలపై ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంట్‌లో మోన మునులుగానే కొనసాగడం. ఎదురు దాడులకు దిగడంతో పాటు సదరు దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజాసంక్షేమానికి, భద్రతకే కాదు అంతర్జాతీయ సమాజంలో దేశ పరువు ప్రతిష్టలకు భంగం కలిగే ప్రమాదమున్న నేపథ్యం లో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో చర్చకోసం పట్టుబడితే వారి మైకులు కట్ చేయడం, సభ నుండి సస్పెండ్ చేయడం. తదనంతరం ఏ చర్చా లేకుండా భారత ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే అనేక చట్టాలను జారీచేస్తుండడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలుగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. డెబ్భై ఐదు సంవత్సరాల దేశ పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా 152 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి బహిష్కరించడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిలువెత్తు నిదర్శనమేననే పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేశంలో అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే పార్లమెంట్‌లో సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార పక్షంలో వున్నా, విపక్షంలోవున్నా ఈదేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో రేయింబవళ్లూ రాజ్యాంగ బద్ధమైన, నైతికమైన బాధ్యతను నెరవేర్చాల్సిన వారే. అందులో భాగంగా అనివార్యంగా చట్టసభల్లో అధికార, విపక్షాలు ఎంతో సంయమనంతో ప్రజల సమస్యల పరిష్కారమే కేంద్ర బిందువుగా అర్థవంతమైన చర్చలను కొనసాగించాల్సిందే. ఐతే అలాంటి చర్చలకు ఊపిరులూదే సానుకూల వాతావరణాన్ని పార్లమెంట్‌లో కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా అధికార పార్టీదే. ఈ నేపథ్యంలో ఎంతో విలువైన పార్లమెంట్ సమయాన్ని నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష పార్టీలు సైతం వృధాచేయరాదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వం నేటి వరకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల మైకులు కట్‌చేయకుండా, చర్చలు ఎంత ఉద్విగ్నభరితమైన వాతావరణంలో జరుగుతున్నా సస్పెన్షన్‌లకు పాల్పడకుండా పూర్తి సంయమనాన్నిపాటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసే వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై శ్వేత పత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు ప్రాణం పోస్తున్న వైనాన్ని సదరు శ్వేతపత్రాలపై గతపదేళ్లలో అధికారంలో కొనసాగి నేడు ప్రతిపక్ష బాధ్యతను నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల స్పందనను అసెంబ్లీ వేదికగా ప్రజలు ఆస్వాదిస్తున్నారు.ఒకటి రెండు సందర్భాల్లో చర్చలువ్యక్తిగత విమర్శలూ, ప్రతివిమర్శలకు దారి తీసినా, ఆర్థికాభివృద్ధికి ఆరో ప్రాణం లాంటి విద్యుచ్ఛక్తి శాఖపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో గత పదేళ్లలో భారీమొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణల పై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సదరు ఆరోపణలపై ఎలాంటి న్యాయ విచారణకైనా మేముసిద్ధమే.మీరు సిద్ధమేనా అంటూ ప్రభుత్వానికి సవాల్ విసరడం,ఆసవాల్‌ను ఎంతో హుందాగా స్వీకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు అవినీతి ఆరోపణల పై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతించాల్సిందే.ఫలితమేదైనా నేడు మన దేశపార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్షపార్టీల గొంతుకలను నొక్కుతూ పార్లమెంట్ సమావేశాల నుండి వారిని బహిష్కరిస్తున్న వేళ అధికార, విపక్షాలు శాసన సభ సమావేశాల్లో ఓ ఆరోగ్యకరమైన సాంప్రదాయానికి ఊపిరులూదుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభను అభినందించాల్సిందే. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 12 వెల: 8.00

మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల 6లో
ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం
హోంమంత్రి వంగలపూడి అనిత 7లో

# మహిళలకు ఉద్యోగ,ఉపాధి



## వర్క్‌ఫ్రం హోం ద్వారా ఇతర ఆర్థిక అర్జనావకాశాలు
## కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటు, డిసెంబర్ 2025 నాటి లక్షన్నర సీట్లు
## మరింత చేరువగా ఆధార్ సంబంధిత సేవలు
### మరో 1000 ఆధార్ కిట్లు కొనుగోలుకు రూ.20కోట్లు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి విద్యార్హతలున్న మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఎంతో మంది చదువుకున్న స్త్రీలు ఇంటికే పరిమతమవుతున్నారన్నారు. వారు గృహిణులుగా ఇళ్లలో మిగిలిపోకూడదని,వారికి వర్క్ ఫ్రం హోం ద్వారా మంచి ఆర్థిక అర్జన అవకాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోవర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోంతో మానవవనరుల సమర్థ వినియోగం జరుగుతుందన్నారు. వీటి ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు అన్వేషించి అన్ని అవకాశాలు కల్పించాలనుకుంటున్నట్లు "ఎక్స్" ఖాతాల్లో సీఎం చంద్రబాబు మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు.రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్‌ల అభివృద్ధి గ్రామాలు, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సూచించారు. వర్క్ ఫ్రం హోమ్, కోవర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్ లైన్ విధానంలో పని చేసి ఉపాధి పొందుతారన్నారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని కుటుంబ వ్యవహారాలు, బాధ్యతల వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారని వారికి అవకాశాలు కల్పిస్తే ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని సీఎం అన్నారు. కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి లక్షన్నర సీట్లు అందు బాటులోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరిం చారు. ఒక్కో సీటుకు 50నుంచి 60 చదరపు అడుగుల విస్తీర్ణం అవస రమని ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంత మంది వర్క్ ఫ్రం హోమ్‌లో పని చేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని సీఎం సూచించారు.రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని అధికా రులను సీఎం ఆదేశించామన్నారు. ఆప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. ఏపీ మిషన్ కర్మయోగి కార్యక్రమంపై కీలక సమాచారం వెల్లడించారు. కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో ప్రభుత్వం అక్టోబర్ నెలలో ఒప్పందం చేసుకుంది. ఏపీ కెపాసిటీ బిల్డింగ్ పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల నైపుణ్యాభివృద్ధిపై ప్రభు త్వం దృష్టి సారించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేది మా ఆకాంక్ష. ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు, విద్యుత్ ఉండాలి. యువతకు మెరుగైన శిక్షణ ఇవ్వాలనేది మా విధానం. పీ4 విధానం ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం.రాష్ట్రంలో పేదరికం నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సరికొత్త విధానాలు తెచ్చాం. బంగారు కుటుంబాలు, మార్గదర్శులు మంచిఫలితాన్ని ఇస్తోంది. ఆగస్టునాటికి 5లక్షల బంగారు కుటుంబాలను పీ4 పరిధిలోకి >>6


సాయి మనోజ్ఞ


అజయ్ రెడ్డి

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో
# తెలుగు విద్యార్థుల హవా

### ఎపి నుంచి ఒకరు, తెలంగాణ నుంచి ముగ్గురుకి100 పర్సంటైల్
### 24 మందికి 100 పర్సంటైల్
### ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టీఏ
### మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్
### ఈ నెల 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్‌ఐటీలతోపాటు ట్రిపుల్ ఐటీల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2025 తుదివిడత పరీక్షల ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 24 మంది 100 పర్సంటైల్ సాధిస్తే రెండు తెలుగు రాష్ట్రాలనుంచి నలుగురు 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండగా.. ఒకరు ఆంధ్రప్రదేశ్ వారున్నారు. జేఈఈ మెయిన్-2025 తుదివిడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ఏజెన్సీ(ఎన్‌టీఏ) శుక్రవారం >>6



# జివిఎంసి మేయర్ పీఠం కూటమిదే

## నెగ్గిన అవిశ్వాస తీర్మానం
### తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

**విశాఖపట్నం ఏప్రిల్ 19;** అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలనే పంతాన్ని నెగ్గినందుకు ఆ పార్టీ నాయకులు జీవీఎంసీ గేటు వద్ద ఆనందంతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు.ముందుగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో నగర మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.నగర మేయర్‌పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారు . ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారు.ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమైనది, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారు. ఎవరు కూడా ప్రతిపాదననకు వ్యతిరేకంగా గాని, తటస్థంగాగానీ లేరు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించడమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రిసైడింగ్ ఆఫీసర్‌ని కలిసిన వైసీపీ నేతలు 27 మంది సభ్యులకు విప్ >>6

## ఎంబిబిఎస్ విద్యార్థి
# ఆత్మహత్య
### యాజమాన్యం వేధింపులే కారణమంటున్న బంధువులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 19ప్రభాతవార్త:** ఎన్ఆర్ఐ వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకాలం రేపింది. ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న శ్రీరామ్ దత్త ప్రణీత్ (24) అనే విద్యార్థి సంగివలస లో గల ఎన్.ఆర్.ఐ వైద్య కళాశాలలో చదువుతున్నాడు. అయితే కళాశాల నాలుగో అంతస్తు నుండి శనివారం దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థులు బంధువులు తెలిపినవివరాల ప్రకారం కళాశాలలో సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని పరీక్ష ప్రారంభం >> 6

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై దాడి
### ఖండించిన ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ సభ్యులు
### బెంగళూరు పోలీసులు నేరస్తుడిని వెంటనే పట్టుకోవాలని డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** బెంగళూరులో కర్ణాటక బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై ఆయన ఛాంబర్‌లో ఓ వ్యక్తి అక్రమంగా ప్రవేశించి పలుమార్లు రాడ్డుతో దాడి చేయడాన్ని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి,వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్,సభ్యులు తీవ్రంగా >>6


శనివారం మీడియాతో మాట్లాడుతున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

# గోశాల గోవులను ఒంగోలులో అమ్మేశారు

## గత ఐదేళ్లపాలనలో అవినీతిపై ఎసిబి విచారణ కోరతాం
## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తల్లితో సమానంగా టిటిడి ఆదీనంలోని తిరుపతి ఎస్వీ గోశాలలో గోవుల సంరక్షణ చేస్తున్నామని, గోశాలపై కోర్టులో పిల్ దాఖలుచేస్తామని కొందరు ఫోన్‌లు చేస్తున్నారని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. టిటిడి గోశాలపై కేసులు నమోదు చేయాలని భావిస్తున్న వారికి తాను ఒకే సూచనచేస్తున్నానన్నారు. టిటిడిలో గత ఐదేళ్ళ పాలనలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తిసహకారం అందిస్తామని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. గతంలో గులాబీరంగు వజ్రంపై కోర్టులో కేసు వేస్తే ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టిటిడిలో ఎలాంటి అవినీతి జరగలేదని తాను హామీఇస్తున్నానని చైర్మన్ వెల్లడించారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోశాలను టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారామ్, నరేశ్‌కుమార్, అఖిల భారత గోసంరక్షణ ప్రధాన కార్యదర్శి కోటి శ్రీధర్‌తో కలసి పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, మంచినీరు. పరిశుభ్రత, అవసరమైన వైద్యం, గోశాలలో గోవులు, పేయదూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించారు. సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని సంచలనం వెల్లడించారు. గత పదినెలల్లో గోశాలలో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా గ్లోబల్ ప్రచారం,డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదన్నారు. 2023-24లో టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అమ్ముకున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. గత గోశాల సంచాలకుడు డాక్టర్ హరినాథరెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్‌లాగా భావించి భారీ అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఎవరినీ గోశాలలోకి రానీయకుండా నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యు లను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. టిటిడిలో జరిగిన అవకతవకలపై ఏసిబి విచారణ కోరుతామని చైర్మన్ నాయుడు తెలిపారు.బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గోశాలలో గోవుల సహజమరణాలపై అసత్య ప్రచారంపై టిటిడి ప్రతిష్టను పలుచనచేయడం మంచిదికాదన్నారు. హరినాథరెడ్డి దుర్మార్గుడని, పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యుడుగా పనిచేసిన కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు,గడ్డి ఇతర రాష్ట్రాల నుండి గోవుల కొనుగోలులో భారీగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గోవులు ప్రసవమయ్యాక గోవులు ఏమయ్యాయో టిటిడిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. గోశాలను వివాదం చేయొద్దని ఆయన కోరారు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులకు షాక్ !
### తొలివేటు మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌పైనే



**తిరుమల,ఏప్రిల్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకానుకల ద్వారా వేతనాలు అందు కుంటూ,సౌకర్యాలు పొందుతున్న అన్యమత >>6

# దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: అమిత్‌షా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సూచించారు. దాని వల్ల మరో 40-50 ఏళ్లు జీవించి,దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి, నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను అని చెప్పారు.'నేను ఎలాంటి అల్లోపతి మందులు ఇన్సులిన్ తీసుకోవడం లేదు' అని పేర్కొన్నారు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహావెయిట్ లాస్ జర్నీలో నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం, వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం >>6

# ఢిల్లీలో కూలిన భవనం: 11 మంది మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** దేశ రాజధాని ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది.

శనివారం తెల్లవారుజామున శక్తివిహార్ ప్రాంతంలో భవనం కూలిన విషయం తెలిసిందే. జాతీయ విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు, వలంటీర్లు దాదాపు 12 గంటల పాటు శ్రమించి శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీసుకొచ్చారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దుర్ఘనలో భవనం యజమాని తెహాసీన్ (60) మృతి చెందారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన 11 మంది ఆసుపత్రిలో చికిత్స అందించగా వారిలో ఆరుగురు అదే రోజు డిశ్చార్జ్ అయ్యారు.

మిగతా వారికి చికిత్స కొనసాగుతోంది. భవనం కూలడంతో మొత్తం 22 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్టు పోలీసులు తెలిపారు.

## మద్యం కుంభకోణంలో
# మిథున్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్



**విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కేసులో వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డిపై సిట్ అధికారుల విచారణ ముగిసింది. శనివారం ఉదయం విజయవాడలోని సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ని గత8 గంటలుపాటు అధికారుల బృందం ప్రశ్నించింది. మాజీ ఎంపీవిజయసాయిరెడ్డి ఇంట్లో రెండు దఫాలుగా జరిగిన చర్చలపై ఆయన్ని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం స్వల్ప భోజన విరామం అనంతరం అధికారులు మళ్లీ విచారణ కొనసాగిస్తున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయవాది సమక్షంలో మిథున్‌రెడ్డిని సిట్ చీఫ్ రాజశేఖర్‌బాబు నేతృత్వంలోని బృందం ప్రశ్నిస్తోంది. రాజ్ కసిరెడ్డి, అవినాష్ , చాణక్యరాజ్‌లతో సంభాషణలపై అతడిని ఆరా తీసినిట్లు సమాచారం మద్యం పాలసీపై జరిగిన సంభాషణలపైనా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఆదాన్ డిస్టిలరీ, డీకార్ట్‌కు రై.100 కోట్ల రుణం ఇప్పించడంలో మిథున్‌రెడ్డి పాత్రపై సిట్ ఆరా తీసింది. మద్యం పాలసీపై ప్రైవేటు వ్యక్తులతో ఎందుకు చర్చించారని అడిగింది. అంతేకాకుండా శుక్రవారం విజయసాయిరెడ్డి వెల్లడించిన వివరాల ఆధారంగా మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.వైఎస్సార్సీపీ పాలనలో జరిగిన వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణంలో రాజ్‌కసిరెడ్డితో పాటు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ఉన్నారని విజయసాయిరెడ్డి బహిర్గతం చేశారు. నిన్న సిట్ విచారణకు హాజరైన వైఎస్సార్సీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి, విచారణ ముగిశాక మీడియాకు కీలక వివరాలు వెల్లడించారు. జగన్ జమానాలో మద్యం కుంభకోణం ద్వారా భారీగా అనుచిత లబ్ధి పొందిన కంపెనీల్లో ఒకటైన అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనుక రాజ్ కసిరెడ్డితోపాటు మిథున్‌రెడ్డితఉన్నారని విజయసాయిరెడ్డి తేల్చి చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం >>6



# చక్రం తిప్పింది విజయసాయే
### వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డే చక్రం తిప్పారని రాజ్యసభ సభ్యులు, వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి >>6

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు



### చరిత్ర బయటపెడతా
### రాజ్ కసిరెడ్డి

**విజయవాడ.ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంతో తనకు >>6



వైకాంగ్రెస్ పార్టీ బీసీ సదస్సులో జ్యోతిరావు పూలే,రాజశేఖరరెడ్డి విగ్రహాలకు అంజలి ఘటిస్తున్న ఆ పార్టీ నేతలు

# సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన పార్టీ వైఎస్సార్సీ

## రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి,

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన ఏకైక పార్టీ వైయస్ఆర్‌సీపీ అని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త(కోఆర్డినేటర్) సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.వైయస్ఆర్‌సీపీ బిసి విభాగం కీలక సమావేశం పార్టీ కేంద్రకార్యాలయంలో శనివారం జరిగింది.ఈ సభలో పార్టీ బీసీ నేతలతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే.వైఎస్ రాజశేఖరరెడ్డికి పూలమాలలు వేసి నివాళిని అర్పించారు సజ్జల రామకృష్ణారెడ్డి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సమన్యాయం అందించి ప్రగతికి బాటలు వేయాలని అన్ని రాజకీయ పార్టీలు చెబుతాయి, కానీ మాటల్లో కాదు చేతల్లో చూపించింది ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమే. ఇది ప్రజలకు కూడా తెలుసు. ఐదేళ్ళలో వైఎస్సార్‌సీపీ వారు ఎవరైనా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా వైయస్ జగన్ గారు పాలించారు. సామాజిక న్యాయం విషయంలో అతి పెద్ద ముందడుగు వేశాం. తండ్రి వైఎస్సార్ ఆశయాలను సాధించేందుకు అగ్నిపరిక్షలన్నీ ఎదుర్కొని జగన్ తను నమ్మిన సామాజిక న్యాయం కోసం కృషి చేశారు. సమాజంలో అణగారిన వర్గాలు ఏ మేరకు వాటా ఉంటే అన్ని చోట్లా నిర్ణయాధికారం వారికి దక్కుతుందో ఆలోచించి వారికి ఆమేరకు అవకాశం కల్పించారు. చంద్రబాబుది అవకాశవాద రాజకీయం, అధికారంలోకి రాగానే దోచుకోవడం. చంద్రబాబు ఈ సారి గతంలోలాగా కూడా చెప్పడం లేదు, ఓపెన్ గానే నేను చేయనంటున్నాడు, బరితెగించి మాట్లాడుతున్నాడు. జగన్ సంక్షేమం విషయంలో చెప్పనివి కూడా చేసి ఆ తర్వాత ప్రజల వద్దకు వెళ్ళారు. పేదల గుండెల్లో మనం సంపాదించుకున్న స్థిరమైన స్థానం చెక్కు చెదరలేదు. చంద్రబాబు ఈ పదినెలల పాలన చూసి జనానికి అర్ధమవుతుంది. చంద్రబాబు దుర్మార్గపు పాలనను మనం ప్రజల్లోకి తీసుకెళదాం. మనం ప్రజల పక్షాన ఉన్నామనే విషయం కూడా వారికి తెలియజేద్దాం. మనం వ్యవస్థాగతంగా బలోపేతం అవుదాం, మన బీసీలంతా ఒక్కటై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎదిరించాల్సిన సమయం వచ్చింది. విశాఖ మేయర్ గా ఒక బీసీ మహిళను జగన్ నియమిస్తే ఆమె పదవీ కాలం ముగియకముందే అక్రమంగా దింపేశారు. పూలే ఆశయాలను జగనన్న కొనసాగించారని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళదాం. బీసీలు అత్యంత బలమైన వర్గం, మనం ఏదైనా సాధించగలం. తుదిశ్వాస వరకూ బీసీలు జగనన్నకే అండగా ఉంటారు.

# తెలుగు విద్యార్థుల హవా

>> రాత్రి పొద్దుపోయాక విడుదల చేసింది. జేఈఈ మెయిన్ పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. తుది విడత జేఈఈ మెయిన్‌కి సంబంధించిన ఫైనల్ కీని శుక్రవారం విడుదల చేయగా.. ఫలితాలను రాత్రిపొద్దుపోయాక విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 24 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో తెలంగాణకు చెందిన వారు ముగ్గురు ఉండగా.. ఏపీకి చెందిన వారు ఒకరున్నారు. **9.92 లక్షల మంది హాజరయ్యారు:** జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరిలో నిర్వహించగా.. జేఈఈ మెయిన్ రెండోవిడత పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 8 వరకు జరిగాయి. పరీక్షలకు 10,61,840మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9,92,,350 మంది హాజరయ్యారు. తుది విడత పరీక్షకు బాలురు 7,26,205మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 6,81,871 మంది హాజరయ్యారు. బాలికలు 3,35,635 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,10,479 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడత పరీక్షలు ముగిసిన నేపథ్యంలో రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టీఏ ఫైనల్ స్కోర్‌ను ప్రకటించింది. రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరయ్యారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకున్నారు. 100 పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థులు..తెలంగాణకు చెందిన వంగాల అజయ్ రెడ్డి,బన్ని బ్రత మజ్జే, హార్ష్ గుప్త తోపాటు ఏపీకి చెందిన సాయి మనోజ్ఞ గుత్తికొండ 100 పర్సంటైల్ సాధించారు. **మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష.. 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ:** మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌కి మెయిన్‌లో కటాఫ్ మార్కులను ప్రకటించారు. జనరల్ కేటగిరి 93.10, ఈడబ్ల్యూఎస్ కేటగిరి 80.38, ఓబీసీ కేటగిరి 79.43, ఎస్సీ కేటగిరి 61.15, ఎస్టీ కేటగిరి 47.90గా నిర్ణయించారు. ఈ కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2.50 లక్షల మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కలగనుంది. అడ్వాన్స్‌డ్ పరీక్షకి అర్హత సాధించిన వారి నుంచి ఈ నెల 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ సారి జేఈఈ అడ్వాన్స్‌డ్‌ని ఐఐటీ కాన్పూర్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 18న నిర్వహించనున్నారు. ఈ నెల 23 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 18న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను జూన్ 2న ప్రకటించనున్నారు.

# కంచె గచ్చిబౌలి ఘటనలో పోలీసులకు స్మిత సబర్వాల్ సమాధానం

## ఫోటోలు రీట్వీట్ చేసిన రెండు వేల మందిపై చర్యలు తీసుకుంటారా...? అని ప్రశ్న

## ఆ మర్మం ఏమిటో...? స్మిత సబర్వాల్‌కు సిఎం సిపిఆర్ఓ కౌంటర్ ట్వీట్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కంచె గచ్చిబౌలి ఘటనపై నకిలీ ఫోటో రీట్వీట్ చేసినందుకు పోలీసులు ఇచ్చిన నోటీసులకు సీనియర్ ఐఎఎస్ అధికారి, పర్యాటక శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ సమాధానం ఇచ్చారు. అయితే ఇదే సమయంలో ఆమె పోలీసులకు అడిగిన ప్రశ్నలు సంచలనంతో పాటు దుమారం రేపాయి. గచ్చి బౌలిలో సెంట్రల్ యూనివర్శిటీలో జరిగిన ఘటనలపై ఆర్టిఫిషియల్ ఫోటోను ఆమె రీట్వీట్ చేయడం తెలిసిందే. స్మిత సబర్వాల్‌తో పాటు పలువురు రాజకీయ నేత లు, సెలబ్రటీలు ఈ ఫోటోను రీ ట్వీట్ చేయడం విదితమే. మొదట ఈ ఫోటో అసలైనదిగా ప్రచారం జరిగినా దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఇది నకిలీదని తే ల్చడంతో ఈ ఫోటోను అందరు తొలగించారు. ఇలా తొలగించిన వారికి పోలీసులు నోటీసులు ఇవ్వగా అందులో స్మిత సబర్వాల్ కూడా వున్నారు. కాగా పోలీసుల నో టీసులకు సమాధానం ఇచ్చిన స్మిత సబర్వాల్ తాను ఒక్కదానినే ఈ ఫోటోను రీట్వీట్ చేయలేదని, రెండు వేల మంది దీనిని షేర్ చేశారని వారందరిపైనా చర్యలు తీ సుకుంటారా...? అని స్మిత సబర్వాల్ పోలీసులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఇలా చేయకుంటే తనను మాత్రమే టార్గెట్ చేసినట్లవుతుందని, ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లవుతుందని ఆమె పోలీసులకు వెల్లడించారు.

### స్మిత సబర్వాల్‌కు సిఎం సిపిఆర్ఓ కౌంటర్ ట్వీట్

కాగా కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గచ్చిబౌలి పోలీసుల నోటీసులకు సమాధానం ఇచ్చే క్రమంలో పోలీసులను ఉద్దేశించి స్మిత సబర్వాల్ చేసిన ట్విట్‌కు సి ఎం రేవంత్ రెడ్డి సిపిఆర్ఓ కౌంటర్ ట్విట్ చేశారు. ఆ ఐఎఎస్ అధకారిణి దృష్టి కోణంలో మార్పు ఎందుకు వచ్చింది...? అధికార మార్పిడి జరిగితే అభిప్రాయాలు మా రొచ్చా...? అంటూ సిపిఆర్ఓ ఘాటుగా ప్రశ్నించారు. అప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా అడవులను నరికేయించిన, వన్య ప్రాణులను తరిమిన (సిఎంఓలో ఇరిగేషన్ బాధ్యతలు నిర్వహించిన) వీరే అప్పుడు కపిపించని తప్పు...ఇప్పుడు తప్పు పట్టడంలో మర్మం ఏందో...? అసలు ఏడుపు వన్య ప్రాణుల కోసమా...? అధికారం కోల్పోయిన వారి కోసమా...? అంటు సిఎం సిపిఆర్ఓ ట్విట్ చేశారు.

# మహిళలకు ఉద్యోగ,ఉపాధి

>> తీసుకుని వస్తాం.ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని "ఎక్స్" ఖాతాల్లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు ప్రజలకు నాణ్యమైన సేవలు, సమర్థ పాలన అందించేలా అన్ని ప్రభుత్వశాఖలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశిం చామన్నారు. అన్నిశాఖల్లో రియల్‌టైమ్ సమాచారాన్ని సేకరించి ఆర్టీజీఎస్ ద్వారా సమీకృతం చేస్తున్నామన్నారు. ఆధార్ సంబంధింత సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేలా మరో 1000 ఆధార్ కిట్ల కొనుగోలు కోసం రూ.20 కోట్ల నిధులను సీఎం మంజూరు చేశారు. అలాగే రాష్ట్రంలో 100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒకే పోర్టల్ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. రాష్ట్రంలో జనన-మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని సీఎం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.అమరావతి, పోలవరంతో పాటు అనేక వ్యవస్థలను జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు గత 6 నెలలుగా శ్రమిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కోలుకునేలా చేయటంతో పాటు సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు కూడా పెరిగాయన్న చంద్రబాబు అన్ని రాత్రికి రాత్రే జరిగిపోవాలి అంటే సాధ్యం కాదు అనేది అందరూ గ్రహించాలన్నారు. ఆర్థిక పరిస్థితిని గాడిని పెట్టి అందరి సమస్యలూ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అన్నీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## దాడిని ఖండించిన ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ సభ్యులు

>> ఖండించారు. సదాశివరెడ్డి తన ఛాంబర్‌లో తన విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అక్రమంగా ప్రవేశించడమే కాక ఆయన్ను ఐరన్ రాడ్లతో పలుమార్లు దాడిచేశాడని, ఈ దారుణమైన చర్య వ్యక్తిగతమైన దాడి మాత్రమే కాకుండా న్యాయవృత్తి యొక్క గౌరవం,గాయపరిచే ఘోరమైన చర్యని వారు ఉద్ఘాటించారు. ఈ దాడి న్యాయవాదుల వ్యక్తిగత భద్రతకు ముప్పు మాత్రమే కాకుండా, న్యాయవృత్తి స్వాతంత్రాన్ని,దేశ ప్రజాస్వామ్య విలువలను కూడ గాయపర్చే చర్యగా భావించాలన్నారు. న్యాయవ్యవస్థను కాపాడుతున్న న్యాయవాదుల రక్షణకు తక్షణం ధృఢమైన చర్యలు అవసరమని ఈ సంఘటన స్పష్టం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉందని బార్ కౌన్సిల్ పునరుద్ఘాటిస్తోందన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గతంలోనే న్యాయవాదుల రక్షణ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు గట్టిగా కోరుతున్నట్లు ప్రకటించారు. బెంగుళూరు పోలీసు అధికారులు,చట్ట మలు సంస్థలు నేరస్థుడిని వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని,ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వైఆర్ సదాశివరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుందని వారుస్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడేవిషయంలో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సంపూర్ణ మద్దతును తాము తెలుపుతు న్నామన్నారు.న్యాయవాదులు భయపడకుండా,తమ విధులను నిర్విరామంగా కొనసాగించాలని పేర్కొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య

>>లోనే ప్రణీత్ కి ఇవ్వాల్సిన ఓఎంఆర్ షీట్ ను ఇన్విజిలేటర్ తీసుకోవడం జరిగిందని విద్యార్థులు కుటుంబ సభ్యులు చెప్తున్నారు. సుమారు మూడు గంటలసేపు ఇన్విజిలేటర్ని ప్రాధాయ పడినప్పటికీ యాజమాన్యం కనికరించలేదని వారు తెలిపారు. పరీక్ష సమయం ముగియడంతో మనస్థాపన చెందిన ప్రణీత్ అందరూ చూస్తుండగానే నాలుగో అంతస్తు నుండి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు ఆరోపించారు. ప్రణీత్ మృతికి యాజమాన్యం వేధింపులే కారణమని బంధువులు, మిత్రులు ఆరోపించారు. వేధించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అక్కడ విద్యార్థులు నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: అమిత్ షా

>> రెండు గంటల వ్యాయామం. మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెబుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఇలాంటి సూచనలు చేసిన గతంలో చేశారు. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు.అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా,వంట నూనెల వినియోగాన్ని 10శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరగించాలని ప్రజలకు సూచించారు.

# మేయర్ పీఠం కూటమిదే

>> జారీ చేసినట్టు ఇన్చార్జ్ కమిషనర్ కు తెలియజేసిన వైసిపి విప్ తైనాల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైసిపి గుర్తుపై గెలిచి విప్ దిక్కరించినట్టు 27 మంది పేర్లు గుర్తించామని ఆయన అన్నారు. విప్ కాపీని ఇన్చార్జి కమిషనర్ కు అందజేశామని చెప్పారు. రూల్ 9(డి) ఆఫ్ జీవీఎంసీ మోషన్ ఆఫ్ నో కాన్ఫిడెన్స్ ఇన్ మేయర్ రూల్స్ 2008 ప్రకారం ఇన్చార్జ్ కమిషనర్ ప్రొసీడింగ్ ఆఫీసర్కు వివరించామన్నారు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులకు షాక్ !

>> ఉద్యోగులపై చర్యలకు టిటిడి సిద్ధమైంది. ఇప్పటికే 18మంది అన్యమత ఉద్యోగులైన అధికారులపై తొలి విడతగా గుర్తించి బదిలీ చేయడం, ఇతర శాఖలకు పంపడం చేయాలని నిర్ణయించినా అమలుకాలేదు. దీనిపై వారం రోజుల క్రిందట "వార్త"ప్రత్యేక కథనం వెలువడించింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్పందించారు. ఎట్టకేలకు ఆ 18మందిని తొలగించాలని నిర్ణయించారు. తిరుమల పుణ్యక్షేత్రం హిందువుల మనోభావాలతో ముడిపడి ఉండటం, అన్యమత ఉద్యోగులు వారివారి మతాలను ఆచారాలను పాటిస్తూ టిటిడిలో కొలువుచేసుకోవడం వల్ల హిందువులకు ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో టిటిడి పరిధిలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. టిటిడి పరిధిలోని తిరుపతి పరిపాలన భవనం, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న అన్యమతస్థుల్ని తొలగించే,బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. శనివారం టిటిడి పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి,అసుంతను చంద్రగిరి నరసింగాపురంలోని ఆయుర్వేద పార్మశీకి బదిలీ చేస్తూ టిటిడి ఇఓ శ్యామలరావు ఉత్తర్వులు జారీచేశారు. హిందూ మతంకాకుండా అన్యమతాల సాంప్రదాయాలు పాటిస్తూ ఆ ప్రార్థనామందిరాలకువెళ్ళడం, ఇళ్లలో మతాలకు చెందిన ఫోటోలు ఉండటంతో ఈ చర్యలు తప్పనిసరిగా మారింది. అంతేగాక టిటిడిలో పనిచేస్తూ దేవుని లడ్డూ,ఇతర ప్రసాదాలు కూడా తీసుకోని ఆమెపై ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను బదిలీచేశారు. అంతేగాక ఆమెపై ఇప్పటికే ల్యాబ్ పరికరాలమాయం ఇతర ఆరోపణలు ఉన్నట్లు టిటిడి తెలిపింది. ఇంకా మిగిలిన అన్యమతస్థులపై వేటు తప్పదన్న సంకేతాలను టిటిడి వెల్లడించింది.

# 22న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

## మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి

## ఈ నెల 10తో ముగిసిన మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఈ నెల 22న మధ్యాహ్నం 12 గంటలకు నాపంల్లిలోని ఇంటర్ బోర్డులో ఫలితాలను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఈ నెల 10తో మూల్యాంకనం ముగిసింది. దీంతో మూల్యాంకనం తరువాత పనులను పూర్తి చేసుకొన్న ఇంటర్ బోర్డు ఈ నెల 22న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి సిద్ధమైంది. మార్చి 21 నుంచే మూల్యాంకనాన్ని ప్రారంభించగా.. అంతకంటే ముందుగానే మార్చి 10 నుంచే సంస్కృతం మూల్యాంకనాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొనసాగించారు. మూల్యాంక కేంద్రాల్లో సిబ్బందికి మొదటిసారి ఈ ఏడాది నుంచి ఆధార్ బయోమెట్రిక్‌ను అటెండెన్స్‌ను అమలు చేశారు. గత ఏడాది 17 కేంద్రాల్లో మూల్యాంకనం జరగగా ఈ ఏడాది అదనంగా వరంగల్, మెదక్‌లోనూ మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో నాలుగు విడతల్లో మూల్యాంకనం కొనసాగింది. ఇంటర్ పరీక్షలకు 9,96,971 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వారిలో పరీక్షలకు 97 శాతానికిపైగా విద్యార్థులు హాజరైనట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.



ఢిల్లీలో కూలిన భనాల శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

## మిథున్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్

>> ఏర్పడ్డాక నూతన మద్యం విధానానికి సంబంధించిన తొలి రెండు సమావేశాలు హైదరాబాద్, తాడేపల్లిలోని తన నివాసాల్లోనే జరిగాయని విజయసాయిరెడ్డి అంగీకరించారు. వ్యాపారం చేసుకునేందుకు అరబిందో కంపెనీ నుంచి 100 కోట్లు అప్పు ఇప్పించండని మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, ఎస్‌పీవై డిస్టలరీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి కలిసొచ్చి తనను అడగ్గా శరత్‌చంద్రారెడ్డితో రుణం ఇప్పించానని విజయసాయి వెల్లడించారు. ఒక మిథున్‌రెడ్డి విచారణ దాదాపు ఈ రోజు రాత్రి వరకు జరిగింది. విచారణ అనంతరం మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విచారణంశాలను ప్రస్తావించడం పట్ల విముఖత చూపించారు.ఈ వ్యవహారంలో తాను వేసిన పిటిషన్ న్యాయస్దానం విచారణలో ఉందని,ఇప్పటికి ఏమీ మాట్లాడలేనని ఆయన తెలిపారు.

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు

>> ఎలాంటి సంబంధం లేదని ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తేల్చి చెప్పారు. తనపై ఆరోపణలు చేసిన విజయసాయి రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత.. విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు. రాజ్ కసిరెడ్డి శనివారం ఒక ఆడియో మెసేజ్ రిలీజ్ చేశాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇచ్చారు.. అంతేకాదు.. తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. తనకు రెండుసార్లు నోటీసులు ఇచ్చారని ఆడియో మెసేజ్‌లో పేర్కొన్నారు. దీనిపై తాను కోర్టుకు వెళ్లగా.. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారని కసిరెడ్డి పేర్కొన్నారు.

# చక్రం తిప్పింది విజయసాయే

>> ఆరోపించారు. లిక్కర్ కేసు విచారణ సందర్భంగా రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వైఎస్సార్‌సీపీ కోటరీ వ్యాఖ్యలపై సుబ్బారెడ్డి తీవ్ర స్దాయిలో ధ్వజమెత్తారు. వైకాంగ్రెస్‌లో కోటరి ఎంటో విజయసాయి చెప్పాలన్నారు. అసలు అలాంటి కోటరీ ఒకటి ఉందో లేదో ఆయనకే తెలియాలి అంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విజయసాయికి వ్యాఖ్యానించారు.శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదోరకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారు. ఆయన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్ల ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పింది. అలాంటప్పుడు పార్టీలో కోటరీ ఉందో? లేదో? కోటరీ నడిపించెదవరో ఆయనకు తెలియదా? ఇప్పుడేమో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని ఆయనే చెప్పుకుంటున్నాడు. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అద్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకులతో అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు. మా పార్టీలో నెంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు. రాబోయే రోజుల్లో కూడా ఉండదు. మా పార్టీలో నెంబర్ వన్ నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్‌రెడ్డే అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఏం ఆశించి విజయసాయిరెడ్డి పార్టీ నుంచి బయటకు వెళ్ళారో.ఆయన ఆలోచనలు ఎంటో ఆయనకే తెలియాలన్నారు.పార్టీలో ఉండి ఒక మాదిరిగా,బయటకు వెళ్ళి మరోలా మాట్లాడే విజయసాయి ఏ స్వార్దంతో ఇలా వ్యవహరిస్తున్నారో ఎప్పటికైనా బయటపడుతుందన్నారు.

# కళాశాల భవనం పై నుండి దూకి విద్యార్ధిని ఆత్మహత్య

**కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** చదువులో రాణించలేకపోవడం, పలు సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలుకూరు మండల పరిధిలోని గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిలుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన గంగాధర కృష్ణవేణి (21) గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుందన్నారు. ఉగాది పండుగకు సెలవులు ఇవ్వడంతో ఇంటికి వెళ్లిన కృష్ణవేణి శుక్రవారం తల్లి లక్ష్మి మ్మతో కలిసి రాత్రి తొమ్మిది గంటలకు కళాశాలకు చేరుకున్నట్లు తెలిపారు. తల్లితో కలిసి రూమ్ లో ఉన్న కృష్ణవేణి తెల్లవారుజామున గదిలో నుండి బయటకు వచ్చి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు విద్యార్థిని మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలి తల్లిదండ్రులు తమ అమ్మాయి చదువులో రాణించ లేకపోవడంతో మనస్థాపంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. మృతురాలి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

# మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగార్థుల ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదలైంది. గతంలో ప్రకటించినట్లే మొత్తం 16,437 ఉపాధ్యాయ పోస్టు భర్తీకి ఏపీ పాఠశాల విద్యాశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఆదివారం నుంచి అంటే ఏప్రిల్ 20 నుంచి మే15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు.జూన్ 6నుంచి జూలై వరకు సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.సప్తమి సా.6.56
పూర్వాషాఢ ఉ.11.45
వర్జ్యం రా.8.01-9.40
దు.సా.4.40-5.30
శుభసమయం : ఉ.6.40-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం** :బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృషభం** : ప్రయాణాలలో తొందర పాటు వద్దు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వస్తు సేకరణ.

**మిథునం**: పట్టుదల పెరుగుతుంది. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం** :మీ శక్తి సామర్థ్యాలకు పరీక్షాకాలం. శ్రమ తప్ప ఫలితం ఉండదు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం**:వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల నుండి విలువైన సమాచారం.

**కన్య** : ఊహించని విధంగా అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. వస్తులాభం.

**తుల** : రెండు, మూడు విధాలుగా ఆర్థికలాభాలు పొందుతారు. క్రయ విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం**: ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు**: గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం**:ముఖ్యమైన విషయాలలో ఓటమి తప్పదు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం**:అనుకోని అతిధుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వస్తు సేకరణ.

**మీనం** : కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ధనవ్యయం. వాహనయోగం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్‌కి ప్రజలు సహకరించించాలి

## - మండల పరిపాలన అధికారి



**కొత్తపేట రూరల్ , ఏప్రిల్ ,19 , ( ప్రభాతవార్త ) :**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని మండల పరిపాలన అధికారి రామ స్వరూపు అన్నారు.మండలం మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం థీమ్ లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు.అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను అందరిచేత మండల పరిపాలన అధికారి చేయించారు .గ్రామంలో ర్యాలీ నిర్వహించి దుకాణదారుల వద్ద నుంచి ఈ వేస్టేజ్ ను పంచాయితీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్స్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో " స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**పిఠాపురం, ఏప్రిల్ ,19 , ( ప్రభాతవార్త )**

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, శనివారం పిఠాపురం పట్టణంలోని స్థానిక శ్రీ బాదం మాధవరావు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది.

ఈ- వ్యర్థాలు వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి జీ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్. వర్మ, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని పాఠశాల ఆవరణంలోని పరిసరాలను శుభ్రం చేశారు.ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ వ్యర్థాలతో కలిగి దుష్పరిణామాలను వివరిస్తూ పాఠశాల విద్యార్థులు వేసిన రంగోలిలను



పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ - వ్యర్థాలు అంటే ఏమిటి, ఈ - వ్యర్థాలు పర్యావరణంపై చూపిస్తున్న ప్రభావం, ప్రకృతి సహజంగా వచ్చిన ఇంధన వనరులను ఏ విధంగా వినియోగించుకుంటే భవిష్యత్ తరాలకు అందించవచ్చు అనే అంశాలపై విద్యార్థులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు,పాఠశాల ప్రధానో పాధ్యాయుడు జీ.శ్యాంమ్ బాబు, కన్స్యూమర్ ఫారం మెంబర్ శుసి,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చెయ్యాలి : ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం, ఏప్రిల్ ,19 ( ప్రభాతవార్త ) :**

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చెయ్యాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు సూచించారు. గోపాలపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఎమ్మెల్యే వెంకట్రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంత ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, వైద్య సేవల్లో ఎలాంటి కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, అందుకు స్థానిక ప్రజా



ప్రతినిధులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి సమస్య రాకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు జాగ్రత్త పడాలన్నారు. యే గ్రామం నుంచి కూడా ప్రధానంగా ఈ మూడు సమస్యలు ఉత్పన్నం కాకూడదని ఎమ్మెల్యే అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చిన అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగాంగా ఈ-వ్యర్థాల రిసైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా శాఖలు సాధించిన ప్రగతి గూర్చి అడిగి తెలుసుకున్నారు. కరిచర్లగూడెం, సగ్గొండ గ్రామ సర్పంచ్ లు అన్సర్ భాషా, యండపల్లి శేఖర్ బాబులు మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న మంచినీరు, విద్యుత్, ఆరోగ్యశాఖ పరిధిలో సమస్యల గూర్చి సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ పెడచెవిన పెడుతూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. ఇకపై అటువంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, ఇళ్ల భాస్కరరావుతో పాటు సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖాధికారులు పాల్గొన్నారు.

# చోరీకి గురైన 454 సెల్ ఫోన్లు అందజేసిన కాకినాడ పోలీసులు



**కాకినాడ టౌన్ , ఏప్రిల్ ,19 ( ప్రభాతవార్త ) :**

వివిధ కారణాల రీత్యా దొంగలించబడిన , పోగొట్టుకున్న 454 సెల్ ఫోన్లను కాకినాడ జిల్లా పోలీసులు రికవరీ చేసి తిరిగి వాటిని ఆ సెల్ ఫోన్ బాధితులకు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం 9వ విడతగా 454 సెల్ ఫోన్లతో కలిపి మొత్తం 2551 సెల్ ఫోనలను రికవరీ చేసామని మరో నెలలో మరో 600 వరకు సెల్ ఫోన్ అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ఫోన్ల ఫిర్యాదు కోసం మోబి ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలను ఉపయోగించుకోవడానికి 949061 7852 అనే నెంబర్కు వాట్సాప్లో హాయ్ లేదా హలో అని మెసేజ్ పంపాలని అలా మెసేజ్ ఇచ్చిన తర్వాత వారికి లింకు వస్తుందని ఆ లింకు నందు పూర్తి వివరాలు నమోదు చేసి ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన CEIR వెబ్సైట్ https://www .ceir.gov.in లో ఫిర్యాదు కొరకు నమోదు చేసుకోనే అవకాశం ఉందన్నారు. అలాగే సైబర్ మోసాల నుండి రక్షణ కోసం వీడియో కాల్స్, ఫోన్ కాల్స్కు స్పందించవద్దని సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సమీపంలో గల పోలీస్ స్టేషన్ను సంప్రదించాలన్నారు. విహారయాత్రలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసుకొని వెళ్లాలని ఆ తర్వాత సంబధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తద్వారా దొంగతనాల అరికట్టేందుకు వీలు కలుగుతుందన్నారు. పోలీసులు సేవలను వినియోగించుకొని నేరాలకు, దొంగతనాలు అడ్డుకట్ట వేయుటానికి ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఎంజేవి భాస్కరరావు, ఏఆర్ శ్రీనివాసరావు, కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బి డిఎస్పి సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి ఈశ్వరుడు, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ సన్యాసిరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ టీ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాడులో మెగా రక్తదాన శిబిరం



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**

జిల్లా కలెక్టర్ సన్మోహన్ సంగిలి ఆదేశాల మేరకు కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో సమావేశం హాల్లో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు, తాసిల్దారు ఎం సూర్య ప్రభ సారధ్యంలో నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరం నకు 58 మంది రక్తదానం చేసినారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు మండలంలోని కూటమి నాయకులు కూడా ఈ రక్తదాన శిబిరంలో కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశ్నన్స పత్రాలు కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జీకే సుధాకర్, ఎంఈఓ రాజబాబు, ఏపీవో కుమార్ స్వామి, బిజెపి మండల అధ్యక్షుడు ఊట వీరబాబు, ఆస్పత్రి అభివృద్ధి వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని, గోపిశెట్టి శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ సచివాలయ సిబ్బంది, మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం



**నిడదవోలు, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**

స్వాతంత్ర్యం వచ్చి 2047నాటికి 100 ఏళ్లు పూర్తి కాబోతున్న సందర్భంగా ప్రజల భాగస్వామ్యంతో దేశం వికసి త్ భారత్ కావాలని, రాష్ట్రం స్వచ్ఛాంధ్రప్రదేశ్ గా మారాలని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.శనివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అమలుచేస్తూ మరోవైపు పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ఆంధ్రప్రదేశ్ ను కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఈ క్రమంలో ఈ- వ్యర్థాలను సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే లెడ్ వంటి రసాయనాలు ద్వారా ప్రజలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో ఈ-వ్యర్థాల పై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందని, తద్వారా ఈ-వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ-వ్యర్థాలపై ప్రజలకు అర్థవంతమైన భాషలో ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా చెప్పి ఈ సందర్భంగా ప్రజలతో మంత్రి దుర్గేష్ స్వచ్ఛాంధ్ర సాధన ప్రతిజ్ఞ చేయించారు. ఈ- వేస్ట్ కలెక్షన్ సెంటర్ ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫౌల్ట్రీ ఫెడరేషన్ అధ్య క్షులు కోమట్లపల్లి వెంకట సుబ్బారావు, ఇంచార్జ్ ఎంపీడీవో కె ఆంజనేయ శర్మ, తహసిల్దార్ పి. ఎన్.డి వి. ప్రసాద్ సర్పంచ్ చీపుళ్ళ కుమారి, ఉప సర్పంచ్ ఈర్పిన సత్య నారా యణ, నీటి సంఘం అధ్యక్షులు కోమట్లపల్లి వీర్రాజు, కాల్ధరి ఎంపీటీసీ చెట్టే నవీన్, మండల జనసేన అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ, తూము శేఖర్, మద్దిపాటి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయం



**రౌతులపూడి , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి అన్నారు. స్వచ్ఛ- ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎండిఓ జి. శివరామకృష్ణయ్య నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించమని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని ఎండివో తెలిపారు. ఈ వ్యర్థాలను తొలగించకపోతే వాటి నుండి విలువడే లెడ్ వంటి రసాయనాలు ద్వారా ప్రజలకు ఎంతో ప్రమాదకరమన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని లక్ష్యంతోనే స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టి, ఈ వ్యర్థాలను సేకరిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తాసిల్దార్ కార్యాలయం, సిహెచ్సి హాస్పిటల్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగమణి, సీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పవరం మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాకినాడ రూరల్ , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**

సూర్య ఐ కేర్, ఏఎల్ ఐ ఫౌండేషన్ సంయుక్త సహకారంతో జై శ్రీమన్నారాయణ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో వికాస తరంగిణి నిర్వహించే మహిళా ఆరోగ్య వికాస్ ఆధ్వర్యంలో స్థానిక సర్పవరంలో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి పెద్దఎత్తున రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రోగ్రాం ఆఫీసర్‌లు పైలా ధనుంజరావు, ఆగస్టీ శివశంకర్ వైద్య సిబ్బంది 350 మందికి తమ సేవలందించారు. పుల్లా



ధర్మరాజు, వెంకట రమణమ్మ, తూము శ్రీనివాస్, కమల, ఓబిలిశెట్టి సత్యనారాయణ, శ్రీదేవి పద్మావతిలు వైద్య బందానికి, రోగులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా తమ సొంత ఖర్చులతో అల్పాహారాలు, భోజనాలు ఏర్పాటు చేసి తమ సేవా దక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పుల్లా చందు, పుల్లా ప్రభాకర్ రావు, పుల్లా శ్రీమన్నారాయణ, పుల్లా స్వామి, పుల్లా నారాయణమూర్తి, జోకా గంగాధర్, వెన్నెపు మురళి తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు పునరుత్థానం కొరకే రన్ ఫర్ జీసస్



**శంఖవరం, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**

క్రీస్తుకు శిలువ వేయడం, క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేప్పేందుకు ప్రతి యేటా 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ ఆనంద్ తెలిపారు. మండలంలోని కత్తిపూడి గ్రామంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీని రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్న శివ కత్తిపూడి గ్రామ సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఈ రన్‌ను ప్రతి సంవత్సరం పవిత్ర శనివారం నాడు అంటే గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సండేల నడుమ.. ప్రభువు క్రీస్తును శిలువ మరియు పునరుత్థాన సందేశం వివరించడం కోసమే ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని . ఇది ఒక క్రీడాస్ఫూర్తి గల వేదిక. 2011వ సంవత్సరంలో కేవలం 30 ప్రాంతాలలో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం.. నేడు విస్తరించి 350 పైగా ప్రాంతాల్లో, దక్షిణ భారతదేశ వ్యాప్తంగా, ప్రత్యేకంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, చెన్నై మరియు విదేశాలలోని కొన్ని ప్రాంతాల్లో నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.దువ్వాడ సాల్మాన్‌రాజు, తిరగటి సతీష్, టి సన్నీ, నందికోళ్ళ హారీష్, యస్ అనిల్, పాస్టర్ ప్రకాష్ కూటమి నేతలు కేలంగి జనార్ధన్ కంచి బోయిన శ్రీను కర్రి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం

**ప్రత్తిపాడు , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**



పోలీసులు పేరు చెప్పి ఫోన్ పే లేదా ఇతర డిజిటల్ యాప్స్ ద్వారా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ పోలీసులమని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మండల ప్రజలు ఎవరూ పడొద్దని విజ్ఞప్తి చేశారు.అక్రమార్జనే ధ్యేయంగా ఈజీ మనీకి అలవాటు పడిపోయి ఎస్సై హాస్పిటల్లో ఉన్నారని, హెడ్ కానిస్టేబుల్ కి యాక్సిడెంట్ అయ్యిందని లేదా మా కానిస్టేబుల్ ఆపదలో ఉన్నారంటూ రకరకాల కారణాలతో మిమ్మల్ని ఫోన్ పే చేయమన్నారని స్టేషన్ సిబ్బంది మాట్లాడుతున్నారంటూ ఎవరైనా ఫోన్ చేసి మిమ్మల్ని డబ్బులు అడిగితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని,1930 లేదా 112కి ఫోన్ చేసి ఆన్లైన్ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనే డబ్బులు కావాలని ఫోన్ పే చేయండని ఎవరని అడగరని, నకిలీ కాల్స్ చేసే వారి భరతం పట్టాలంటే ప్రజల సహకారం కూడా ఉండాలని,ఇటువంటి సైబర్ నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు.

# శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



**మామిడికుదురు , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**

అప్పనపల్లి బాల తిరుపతి శ్రీ బాల బాలాజీ స్వామి వారిని శనివారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి తర్లాడ రాజశేఖరావు కుటుంబ సమేతంగా దర్శిం చుకు న్నారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు అనంతరం ఆయన సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు ప్రత్యేక అర్చనలను నిర్వహించి తీర్థప్రసా దములు అందించారు.ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ రాజు సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయం శనివారం భక్తులతో కిట కిటలాడింది సుమారు 5000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని,వారిలో 2200 మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారని ఆలయ అసిస్టెంట్ కమిష నర్ తెలిపారు.ఈ ఒక్కరోజు ఆదాయం అన్ని అర్జిత సేవల ద్వారా రూ.2లక్షల75 వేల 319 లు సమకూరినట్లు ఆయన తెలిపారు.

# జేఈఈ మెయిన్స్‌లో కత్తిపూడి విద్యార్థి ప్రతిభ

**శంఖవరం, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**



గ్రామీణ ప్రాంత విద్యార్థులు పోటీ పరీక్షలలో సత్తా చాటుతున్నారు. కత్తిపూడికి చెందిన గౌతు పూర్ణ అఖిలేష్ నాగసాయి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సత్తా చాటి ఔరా అనిపించాడు. శుక్రవారం రాత్రి కేంద్ర విద్యాశాఖ ప్రకటించిన ఫలితాలలో 99% పైగా మార్కులు సాదించినట్లు విద్యార్థి తండ్రి సత్యనారాయణ( బుజ్జి) తెలిపాడు. సత్తా చాటిన విద్యార్థిని తల్లిదండ్రులతోపాటూ గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. కె. సత్య సాయి శ్రీనివాస్ భగవాన్ 77 వ ర్యాంక్, డేవిడ్ జాన్సన్ దేవి 2948 ర్యాంక్ ను సాధించారని ఆయన తెలిపారు అడ్వాన్సుడ్ కు 23 మంది అర్హత సాధించారని ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కె నరసింహారావు, ప్రిన్సిపల్ వివిఎస్ఎస్ భానుమూర్తి, అకడమిక్ ఇంచార్జి డి. శ్రీ లక్ష్మి , విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.




# ప్రగతిలో "ప్లేస్మెంట్ డే-2025" వేడుకలు

**గండేపల్లి, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్మెంట్ డే-2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ టి.సి.ఎస్ హెడ్ చల్లా నాగేశ్వరరావు హాజరయ్యారు. 2025 వ సంవత్సరంలో బి.టెక్ పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సాధించిన 1507 కి పైగా విద్యార్థినీ, విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. 2001 వ సంవత్సరం నుండి ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో నిరంతరం కళాశాల ప్రాంగణ ఎంపికల ద్వారా ఉద్యోగ కల్పనలో పురోగతిని సాధిస్తూ, విద్యార్థులలో భవిష్యత్తు పట్ల ఆశ పెంపొందించే విధంగా ఎన్నో ఉత్తమ వార్షిక వేతనాలతో ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. నెలవారీ స్టైఫండ్ తో ఇంటర్న్షిప్ తో అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగ నియామకాలు పొందారని, అంతేకాక వివిధ బహుళజాతి సంస్థలైన టిసిఎస్, టెక్ మహీంద్రా, హెచ్.సి.ఎల్. టెక్, విప్రో, హెచ్.పి., ఇన్ఫోసిస్, ఎఫ్ఎల్ట్రానిక్స్, ఇన్ఫీ, వెరిజాన్, డెలాయిట్ మొదలగు కంపెనీలలో సగటు వార్షికాదాయం 4.58 ఎల్.పి.ఏ లతో ఉద్యోగ నియామకాలు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ "దేశంలోని ప్రముఖ బహుళజాతి సంస్థలు వివిధ మల్టీనేషనల్ కంపెనీలు" తమ కళాశాల విద్యార్థుల పట్ల నమ్మకాన్ని ఉంచినందుకు సంతోషిస్తున్నామన్నారు. తమ కళాశాల అందించే అత్యుత్తమ విద్యా విధానము విద్యార్థినీ, విద్యార్థుల కఠిన శ్రమ మా ఈ ప్రాంగణ ఎంపికల ద్వారా నిరూపితమవుతోందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన కళాశాల మేనేజ్మెంట్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, శ్రీ చల్లా నాగేశ్వరరావు మాట్లాడుతూ 1507 కి పైగా ఉద్యోగాలు సాధించడం ఎంతో మంచి విషయం అని పేర్కొంటూ ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగాలు సాధించిన తర్వాత కూడా నూతన ఆవిష్కరణలు పెంపొందించుకుంటూ, ప్రస్తుత సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం. వి.హరనాథ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్ డాక్టర్ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్, డీన్-ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రాధికామణి, మేనేజర్ కార్పోరేట్ రిలేషన్స్ పి.నాగేంద్రరావు, డిపార్ట్మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్స్,వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సామర్లకోట భీమేశ్వర ఆలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## - దేవస్థానం భూమి కౌలుకు వేలం

**సామర్లకోట, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
సామర్లకోట పట్టణంలో ఉన్న పంచారామ క్షేత్రమైన సామర్లకోట చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారి దేవస్థానం నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి దేవస్థానము, పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచుట జరిగినది. సదరు కార్యక్రమములో కాకినాడ జిల్లా దేవాదాయశాఖ అధికారి ఇ.వి. సుబ్బారావు దేవస్థానము సిబ్బంది మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీస్వామి వారి దేవస్థానమునకు సంబంధించి భీమవరం గ్రామంలో య.22.89 సెంట్లు భూమిని స్వామి వారి దేవస్థానము వద్ద ఉ.10.00 గం. లకు భూమి కౌలు బహిరంగ వేలం 3 సం. రం ల కౌలు కాల పరిమితికి సామర్లకోట గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి బిక్కిన వెంకట రాయ చౌదరి పర్యవేక్షణలో పాటలు నిర్వహించగా కొలమూరి బుర్రయ్య రూ.7,04,000/- లకు హెచ్చుపాటదారునిగా పాట పాడుకున్నారు. గత శిస్తు రూ. 5,88,000/- లు కాగా దేవస్థానమునకు ఆదనముగా రూ.1,24,000/- లు ఆదాయము సమకూరినది. సదరు బహిరంగ వేలములో మాజీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ( బాబు ) మరియు రైతులు తదితరులు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం తెలిపారు.

# ఆదిత్యలో అథ్లెటిక్స్ విద్యార్థుల వీడ్కోలు సభ




**గండేపల్లి , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో అథ్లెటిక్స్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా, చిరస్మరణీయమైన రీతిలో విజయవంతంగా నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు .ఇంజనీరింగ్ చదువుతూ వివిధ క్రీడలు,అథ్లెటిక్ విభాగాలలో ప్రతిభ చూపుతూ యూనివర్సిటీ జాతీయ స్థాయి పోటీలలో విజయాలు సాధించి యూనివర్సిటీ కీర్తి పతాకాన్ని సగర్వంగా ఎగురవేసిన విద్యార్థులను డాక్టర్ శ్రీనివాస రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు, విద్యావిషయకాలు, జీవిత లక్ష్యాలు చెడు అలవాట్లను నివారించడంపై విద్యార్థులు తమ శక్తివంతమైన ప్రసంగంతో జూనియర్లను ప్రేరేపించిన ప్రసంగాలతో కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థి టి. పవన్ కిషోర్ (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, విజయవాడ) ను సన్మానించారు. ఈ సంవత్సరం 10 మంది అథ్లెట్లు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నట్లు పీజికల్ డైరెక్టర్ హెడ్ డాక్టర్.ఎన్.రవి తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షిస్తూ సాగిన భావోద్వేగ ప్రసంగాలు, సరదా సరదా జ్ఞాపకాలు, విద్యార్దులు ప్రదర్శించిన నృత్యాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పీజికల్ డైరెక్టర్లు జి.వి.ప్రతాప్ రెడ్డి, సి . హెచ్.మురళి మోహన్,రమేష్ నాయుడు, బి .అఖిల్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ సరిత విద్యార్థులు పాల్గొన్నారు.

# జేఈఈ ఫలితాలలో తిరుమల విద్యార్థులు జయకేతనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జె.ఇ.ఇ. మెయిన్స్ పరీక్షలో తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు, వివిధ కేటగిరీలలో జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు కె. ప్రణీత్ 2వ ర్యాంకు, కె. యశ్వంత్ సాత్విక్ 3వ ర్యాంకు, పి. శరత్ సంతోష్ 9వ ర్యాంకు, వి, తేజశ్రీ 18వ ర్యాంకు, టి. జశ్వంత్ దొర 30వ ర్యాంకు, కె. అభినవ్ 45వ ర్యాంకు, కె. యశ్వంత్ రాజా 46వ ర్యాంకు, జి. సుజోష్ రాజా 66వ ర్యాంకు, ఇ. వర్షిత్ 76వ ర్యాంకు, యం. కారుణ్య రాజ్ 86వ ర్యాంకు, కె. వెంకట రామ వినీష్ 100వ ర్యాంకు




సాధించడంతో 120, 153, 154, 159, 191..... 2, 1000 5 84 , 5000 318 మంది, 10000 లోపు 562 మంది, 20000 లోపు 944 మంది ర్యాంకులు సాధించారని, కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 2618 మంది అడ్వాన్స్ పరీక్షకు అర్హత పొంది 92% సక్సెస్ రేటు సాధించారని ఆయన తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అభినందించారు.

# విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలి



**అంబాజీపేట, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన బొక్కా వెంకటేశ్వరరావు సన్మాన సభ హెచ్ఎం కడలి సాయిరామ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఐ వి మాట్లాడుతూ ఎంతో మంది. విద్యార్థులను క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి వారి భవిష్యత్ కు వెంకటేశ్వరరావు బంగారు బాటలు వేశారన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. తమకు విద్యాబుద్ధులు మంచి ప్రవర్తన, నవడిక నేర్పిన వెంకటేశ్వరరావు మాస్టారు నుండి ఆశీర్వాదాలు పొంది, ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు పాఠశాలకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు వెంకటేశ్వరరావు దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంఈఓ లు కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, పాప్టో చైర్మన్ ఎన్టీవీ సుబ్బారావు ఎస్ఎంసీ చైర్మన్ పితాని త్రిమూర్తులు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, గణపతి వీర రాఘవులు,అరిగెల బలరామమూర్తి, కొర్లపాటి గోపి, బొంతు పెదబాబు, నేలపూడి నాగభూషణం,విత్తనాల ఇంద్రశేఖర్, దొమ్మేటి వెంకట రామారావు, సూదాబత్తుల రాము, కామిశెట్టి మధుబాబు, పొట్టుపోతు శ్రీనివాసరావు, జి.వి.రమణ, స్టాఫ్ సెక్రటరీ వెన్నపు సత్యనారాయణ, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు

## - ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేటరూరల్ ,ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త )**
ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం, వానపల్లి గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకున్న ప్రతి నెల మూడవ శనివారం థీమ్ లో భాగంగా నేడు ఎలక్ట్రా నిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఎక్కడపడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు. అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి



ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశిం చారు. అలాగే ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను అందరిచేత ఎమ్మెల్యే సత్యానందరావు చేయించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి దుకాణదారుల వద్ద నుంచి ఈ వేస్టేజ్ ను పంచాయితీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే సత్యానందరావు సేకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుపతగా శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి

## అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు




**కోనసీమ బ్యూరో , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త )**
ఏడు వారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయానికి శనివారం భక్తులు పోటే త్తారు. ఏడు ప్రదక్షిణలు చేసే భక్తులతో మాడవీధులు గోవింద నామస్మరణతో మర్మోగాయి. చందన స్వరూపుడు వేంకటేశ్వరుడు నయనా నందకరంగా దర్శనమిచ్చారు. వేకువ జామున 3 గంట లకు సుప్రభాతసేవ, తొలిహారతి ఆనంతరం ప్రారంభమైన దర్శనాలు రాత్రి 10 గంటల వరకు కొనసాగాయి. 50 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా. సామాన్య భక్తులు దర్శించుకోవడానికి గంట సమయం పట్టింది. వచ్చిన భక్తులకు ఉచిత పులిహోర, మజ్జిగ, కూలింగ్ వాటర్, చంటి పిల్లలకు పాలు, బిస్కెట్స్ పంపిణీశారు. వివిధ రుసుముల ద్వారా రూ. 46 లక్షలు ఆదాయం సమకూరింది. రాత్రి ధర్మపథం పేరిట నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, భక్తి సంగీత కార్యక్రమాలు అలరించాయి. వివిధ రాష్ట్రాలు జిల్లాల నుండి ఆర్టీసి ప్రత్యేక బస్సు నడిపింది. ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.





# వాడపల్లి వెంకన్న ఆలయానికి కాలినడకన వెళ్లిన సిఐ విద్యాసాగర్



**రావులపాలెం, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్.విద్యాసాగర్ కాలినడకన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్ళి మొక్కు తీర్చుకున్నారు. తల్లి అనారోగ్యానికి గురి కావడంతో ఆమె ఆరోగ్యం కుదుటపడాలని ఆకాంక్షిస్తూ స్వామి వారిని మొక్కుకున్నారు. తల్లి ఆరోగ్యం కుదుటపడడంతో శనివారం ఆయన బొమ్మూరు నుంచి బొబ్బర్లంక మీదుగా వాడపల్లి వెంకన్న ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

# శృంగవరంలో ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**రౌతులపూడి , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
మండలంలోని శృంగవరం శివారులో ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ 5,400లు స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసామని ఎస్ఐ. జి వెంకటేశ్వరరావు తెలిపారు. కోర్టులో హాజరుపరచడం జరుగుతుందన్నారు.

# సరిపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

**అమలాపురం, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
సరిపల్లి పంచాయతీ లో గ్రామ సర్పంచ్ గెడ్డం స్వరూప సురేష్ బాబు అధ్యక్షతన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" ఈవ్యర్థాల నిర్వహణ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పస్తూ చైతన్య పరిచారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి బి. సుమ,డిజిటల్ అసిస్టెంట్. ఏ మధు,వెట్నరి అసిస్టెంట్




జి. గాంధీ,వార్డ్ మెంబెర్స్ దేవరపల్లి వెంకటపతి, డి. వరలక్ష్మి, జి. శ్రీనివాసరావు, ఈ. సుధాకర్, పి. వెంకటేష్, అంగన్వాడీ టీచర్స్ కె. పరిపూర్ణ, జి. అరుణ కుమారి, జి. లక్ష్మీకాంతం,ఐ. ప్రసన్న గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం సరిపల్లి మెయిన్ సెంటర్ లో వేసవి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.

# కూటమి ప్రభుత్వంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి

## - పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో 25శాతం సీట్లు కేటాయింపు



**కరప , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
చదువుకు అంతరాయాలు, అడ్డుగోడలు ఉండకూడదని ఆలోచించి కూటమి ప్రభుత్వం విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలని నిబంధనలు పక్కాగా అమలు చేసిందని కరప ఎంఈఓలు కె. బుల్లికృష్ణవేణి, పి. సత్యనారాయణలు పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి చిన్నారులకు ప్రైవేట్, ఆన్ ఎయిడేడ్ పాఠశాలల్లో చదువుకునే అవకాశం కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు ప్రైవేట్, ఆన్ ఎయిడేడ్ పాఠశాలలు శనివారం నుంచి సీఎస్ఈ వెబ్ పోర్టల్ లో రిజిస్టర్ కావల్సి ఉంది. దీనిపై కరపలో ఎంఈఓలు స్థానిక విలేకరులతో మాట్లాడారు. విద్యా హక్కు చట్టాన్ని ప్రైవేటు, ఆన్ ఎయిడెడ్ పాఠశాలలో తప్పనిసరిగా పాటించాలని, పేద విద్యార్థులకు ఒకటో తరగతిలో ప్రవేశానికి చర్యలు తీసుకోవాలని ఎంఈఓలు తెలిపారు. ఈ నెల 28 నుంచి మే 15వ తేదీ వరకు అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అదే సమయంలో వారి నివాసానికి సమీపంలో ఉండే పాఠశాలను ఎంపిక చేసుకునే వీలుంది. అనాథలు, హెచ్ఐవీ ఎఫెక్టెడ్, డిజేబుల్డ్ వారికి ఐదు శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు నాలుగు శాతం, బీసీలు, మైనార్టీలు, ఇతరులకు ఆరు శాతం సీట్లు కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.2 లక్షలు, పట్టణ ప్రాంతాల వారు రూ. 1.44 లక్షల ఆదాయానికి మించి ఉండకూడదన్నారు. అందరికీ విద్య అందించేందుకు విద్యా హక్కు చట్టం మేరకు పేదలకు ప్రైవేట్ ప్రవేశానికి అవకాశం కల్పించిందని, ఇది పేద విద్యార్థులకు వరం వంటిదని, నోటిఫికేషన్ ప్రకారం అర్హులతో తల్లిదండ్రులు దరఖాస్తు చేయించాలని ఎవరికైనా సందేహాలుంటే మండల విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఎంఈఓలు బుల్లికృష్ణవేణి, సత్యనారాయణలు సూచించారు.

# శ్రీశ్రీశ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు



**కొత్తపేట రూరల్ , ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం గా విరాజిల్లుతున్న వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జ్ తర్లాడ రాజశేఖర్ రావు కుటుంబ సభ్యులతో కలసి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వాదం అందించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదలను హైకోర్టు జడ్జ్ తర్లాడ రాజశేఖర్ రావు దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సూపెరడెంట్ పూలపర్తి రాంబాబు, నందిశ్వరుడు, అర్చకులు, వేదంపండితులు పాల్గొన్నారు

# అక్షయతృతీయ కు కీర్తిలాల్స్‌లో ప్రత్యేక ఆఫర్లు

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 19 ( ప్రభాతవార్త ) :**
భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. ఇప్పటి నుండి అక్షయ తృతీయ వరకు, వినియోగదారులు వజ్రాభరణాలపై తగ్గింపు పొందవచ్చని, బంగారు ఆభరణాలపై తగ్గింపు పొందవచ్చు అన్నారు. అక్షయ తృతీయ కొత్త ఆరంభాలకు, ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయకమైన రోజుగా పరిగణించబడుతుందన్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు, కీర్తిలాల్స్ వద్ద అత్యుత్తమ సహజ వజ్రాల సేకరణలపై సాటిలేని పొదుపులను అందించేందుకు తాము రాయితీలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆభరణంతో నాణ్యత, హస్తకళ, మరియు వినియోగదారులకు అందించాలన్నదే కీర్తిలాల్స్ కట్టుబాటు, ఈ పండుగ సీజన్లో ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించగలగడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ అన్ని కీర్తిలాల్స్ స్టోర్లలో వారి అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉందన్నారు. దీని ద్వారా వినియోగదారులు విలువైన బంగారం, వజ్రాల ఆభరణాల్లో పెట్టుబడి పెడు తూ అక్షయ తృతీయ పండుగను ప్రత్యేకంగా జరుపుకునే అవకాశం పొందుతున్నారని చెప్పారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అమెరికాను మళ్లీ గ్రేట్‌గా మారుస్తా..

## నా పని చేసుకోనివ్వండి: ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న డిపోర్టేషన్ విధానంపై ఇతర దేశాల్లోనే కాకుండా అగ్రరాజ్యంలోనూ వ్యతిరేకతలు నెలకొంటున్నాయి. కిల్మార్ అబ్రెగో గార్సియా అనే వ్యక్తిని ట్రంప్ యంత్రాంగం ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన విషయంపై తీవ్ర దుమారం రేగింది. ట్రంప్ నిర్ణయాలను ఆయన రాజకీయ ప్రత్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. కాగా ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొంటూ షేర్ చేసిన ఫొటో మార్ఫింగ్ ఫొటో అని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు.
దీనిపై అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ ఎల్ సాల్వెడార్‌కు బహిష్కరించిన కిల్మార్ అబ్రెగో గార్సియా 'ఎం-13' క్రిమినల్ ముఠాలో సభ్యుడని.. గ్యాంగ్ పేరుతో అతడు టాటూ కూడా వేయించుకున్నాడన్నారు. న్యాయస్థానాలు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాయని, అమెరికాను గ్రేట్‌గా మార్చడానికే ఇటువంటి చర్యలు తీసుకుంటున్నానన్నారు. దయచేసి తన పనిని తాను చేసుకోనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. శుక్రవారం ట్రంప్ గార్సియా చేతివేళ్లకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'ఇటువంటి హింసాత్మక ముఠా సభ్యుడికి మద్దతిస్తూ ప్రతిపక్ష డెమోక్రాట్లు అతడిని అమాయకుడిగా పేర్కొంటున్నారు. అతడు క్రూర స్వభావం కలవాడని భార్యని తీవ్రంగా కొట్టి హింసిస్తాడని అధికారులు పేర్కొన్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకుని ఇటువంటి చెడు స్వభావం గల వ్యక్తులను అమెరికా నుంచి బహిష్కరిస్తూ దేశాన్ని మళ్లీ గొప్పగా చేయడానికి కృషి చేస్తున్నాను' అని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.
అయితే ఇది ఆ వ్యక్తికి సంబంధించిన టాటూ కాదని..చేతివేళ్ల ఫొటో తీసి దానిపై టాటూను టైప్ చేసినట్లుగా ఉందని పలువురు నెటిజన్లు అనుమానం వ్యక్తం చేశారు. మిన్నెసోటా రాష్ట్ర మాజీ సెనేటర్ లిండా హిగ్గిన్స్ దీనిపై స్పందిస్తూ ట్రంప్ తను చేస్తున్న చట్టవిరుద్ధమైన చర్యలు బాగా కనిపించేలా ఫొటోను రూపొందించారని అన్నారు. ఫొటోషాప్ గురించి ఆయనకు ఎవరైనా నేర్పించాల్సి ఉంటుందన్నారు. పలువురు నెటిజన్లు గార్సియాకు సంబంధించిన పాత చిత్రాలను పంచుకుంటూ.. ఆయన చేతివేళ్లపై 'ఎం-13' అక్షరాలు లేవని పేర్కొంటున్నారు.

# ఇటలీ జైళ్లలో 'ఏకాంత గదులు'



**రోమ్, ఏప్రిల్ 19:** ఖైదీలు ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందు ఇటలీ ప్రభుత్వం వీలు కల్పించింది. ఈ దేశంలో తొలిసారిగా ఓ జైలులో 'ఏకాంత గదుల'ను ఏర్పాటు చేశారు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం గతేడాది తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ వెసులుబాటు కల్పించారు. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఈ ప్రత్యేక సదుపాయాన్ని శుక్రవారం నుంచి అందుబాటులోకి తెచ్చారు. దీనిపై ఖైదీల హక్కుల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. 'ఏకాంత గదుల ఏర్పాటు మంచిదే. అయితే, దీన్ని వినియోగించుకునే ఖైదీల వ్యక్తిగత గోప్యతకు భంగం కలగకుండా చూసుకోవాలి' అని హక్కు ల కార్యకర్తలు చెబుతున్నారు.
తమ జీవిత భాగస్వాములు లేదా దీర్ఘకాల సహజీవన భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని, ఆ సమయంలో జైలు గార్డులు ఎవరూ అక్కడ ఉండకూడదు అని ఇటలీలోని కాన్‌స్టిట్యూషనల్ కోర్టు గతేడాది జనవరిలో తీర్పు వెలువరించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఈ చర్యలు చేపట్టారు. అయితే, ఈ తరహా సదుపాయం ఐరోపాలోని చాలా దేశాల్లో ఇప్పటికే అందుబాటులో ఉంది. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్‌లోని కొన్ని జైళ్లలోనూ ఖైదీలకు ఏకాంత గదులు ఉన్నాయి.
ఐరోపాలోనే అత్యంత కిక్కిరిసిన జైళ్లు ఇటలీలోనే ఉన్నాయి. అధికారిక గణాంకాల ప్రకారం.. ఈ దేశంలో 62 వేలమంది ఖైదీలు వివిధ నేరాల్లో శిక్ష అనుభవిస్తున్నారు. జైళ్ల గరిష్ఠ సామర్థ్యం కంటే ఈ సంఖ్య 21 శాతం ఎక్కువ కావడం గమనార్హం. ఇక, గత కొంతకాలంగా ఖైదీల ఆత్మహత్య ఘటనలు పెరుగుతున్నాయి. మానసిక అనారోగ్యంతో పలువురు బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీటిని అరికట్టేందుకు ఇప్పటికే అధికారులు పలు చర్యలు తీసుకున్నారు. ఖైదీలు తమ కుటుంబ సభ్యులకు ఎక్కువసార్లు ఫోన్ చేసుకునే వీలు కల్పించారు. తాజాగా భాగస్వాములతో ఏకాంతంగా కలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు.

# క్రిమియాపై రష్యా నియంత్రణకు సిద్ధమే..

## శాంతి ఒప్పందంపై అమెరికా సానుకూలం

**వాషింగ్టన్, ఏప్రిల్ 19:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా, క్రిమియాపై రష్యా నియంత్రణను గుర్తించడానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాంతి ప్రతిపాదన వల్ల రెండు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణ అమలులోకి రానుంది. అందులో భాగంగా రూపొందించిన ఫ్రేమ్‌వర్క్‌ను ఉక్రెయిన్, యూరోపియన్ అధికారులు పారిస్‌లో పరిశీలించారు. క్రిమియాపై రష్యా నియంత్రణ కొనసాగడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకూలంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. యుఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఈ ప్రతిపాదనపై ఫోన్‌కాల్‌లో చర్చలు జరిపారు. ఈ శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ సానుకూలంగా ఉన్నారని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇటీవల పేర్కొన్నారు. యుద్ధాన్ని పూర్తి చేయడానికి ఇది ఓ మంచి అవకాశంగా ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నారన్నారు. రష్యా ఆక్రమించుకొన్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. అప్పుడే సంధి జరిగి యుద్ధం ఆగుతుందన్నారు. అయితే యుద్ధం ముగించడం సాధ్యం కాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని తెలిపారు. కాగా ఈ ఒప్పందంలోని పలు విషయాలపై నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.
వచ్చే వారం లండన్‌లో యూరప్, ఉక్రెయిన్‌తో అమెరికా ఈ విషయంపై చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.
తాజాగా ఐరోపా నేతలతో భేటీ సందర్భంగా ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి తొందరలోనే ఇది సాకారం కావచ్చని పేర్కొన్నారు. అమెరికా ఓ శాంతి ఒప్పందం ముసాయిదా తయారు చేసి ఐరోపా నేతలకు వెల్లడించగా.. వారి నుంచి సానుకూల స్పందనలు వచ్చినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. యుద్ధం ముగింపులో భాగంగా ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందానికి సంబంధించిన మెమోరాండం ఆఫ్ ఇంటెంట్‌పై సంతకం చేశారు. కాగా రష్యానుంచి ఉక్రెయిన్ స్వాధీనం కర్స్క్ ప్రాంతాన్ని మాస్కో దళాలు తిరిగి స్వాధీనం చేసుకోవడం మొదలుపెట్టాయి. యుద్ధానికి ముగింపు పలకాలంటే కీవ్‌కు నాటో సభ్యత్వం ఇవ్వకపోవడం, విదేశీ దళాలను ఉక్రెయిన్‌లోకి అనుమతించకపోవడం, క్రిమియా, మరో నాలుగు ప్రావిన్స్‌లు రష్యాకు చెందుతాయని అంగీకరించడం వంటి డిమాండ్లను నెరవేర్చాలని రష్యా డిమాండ్ చేస్తోంది.

# బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ నేత హత్య

## తీవ్రంగా స్పందించిన భారత్



**ఢాకా, ఏప్రిల్ 19:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతోన్న దాడులపై తాజాగా భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మైనారిటీల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బంగ్లాలో దినాజ్‌పూర్ భబేశ్‌చంద్ర మృతి ఘటన వేళ విదేశాంగ శాఖ స్పందన వచ్చింది. 'బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీ నేత భబేశ్ చంద్రరాయ్ కిడ్నాప్, దారుణ హత్య గురించి మా దృష్టికి వచ్చింది. ఆ ఘటన ఎంతగానో కలిచివేసింది. బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనారిటీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది ఇంకో ఘటన. గతంలో ఈ తరహా దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్షలేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ ఘటనను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎలాంటి సాకులు, వివక్ష లేకుండా మైనారిటీలను రక్షించే బాధ్యత ఈ తాత్కాలిక ప్రభుత్వం నిర్వహించాలని మరోసారి గుర్తు చేస్తున్నాం' అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.
ఉత్తర బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పూర్‌కు చెందిన భబేశ్ చంద్రరాయ్ (58)కు గురువారం సాయంత్రం ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ఇంట్లోనే ఉన్నానని భబేశ్ అవతలి వ్యక్తికి చెప్పారు. అరగంట తర్వాత నలుగురు వ్యక్తులు ఆయన ఇంటికి వచ్చి బలవంతంగా తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు నరబరి గ్రామంలో భబేశ్ తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ కన్పించారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందారు. దుండగులు అతడిని తీవ్రంగా కొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై క్రమంగా దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై భారత్ కూడా స్పందించింది. పొరుగుదేశంలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని పేర్కొంది. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపింది.

# ప్రధాని మోడీ సౌదీలో పర్యటన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 22, 23 తేదీల్లో సౌదీ అరేబియాలో పర్యటించనున్నారు. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు మోడీ ఆ దేశంలో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా మోడీ సల్మాన్ సహా ఇతర ప్రతినిధులతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అలాగే రక్షణ సహకారంపైనా చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన 'మన బహుముఖ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి, బలోపేతం చేయడానికి దోహదపడుతుంది. అంతేగాక వివిధ ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.
కాగా, 2016 తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లడం ఇది మూడోసారి. గతంలో రెండుసార్లు ఆ దేశానికి వెళ్లారు.
ఆ తర్వాత 2023లో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ ఇండియాలో పర్యటించి జి-20 శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇరాన్, అమెరికాకలు పరోక్షంగా అణు చర్చలు జరుపుతున్నారు. అంతేగాక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెలలో సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలోనే మోడీ మోడీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# బుల్లెట్ తగిలి భారత్ విద్యార్థిని మృతి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లిన భారతీయ విద్యార్థిని ఒకరు అక్కడ జరిగిన కాల్పుల్లో అన్యాయంగా ప్రాణాలు కోల్పోయారు. అంటారియో ప్రావిన్స్‌లోని హామిల్టన్ నగరంలో బుధవారం సాయంత్రం ఈ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొహాక్ కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధావా (21) అనే విద్యార్థిని, పనికి వెళ్లేందుకు స్థానిక బస్టాప్‌లో వేచి ఉన్నారు. అదే సమయంలో రెండు కార్లలోని వ్యక్తుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక బుల్లెట్ హర్‌సిమ్రత్ ఛాతీకి తగిలింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు హామిల్టన్ పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తీవ్ర గాయాలతో పడి ఉన్న హర్‌సిమ్రత్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అ యితే, చికిత్స పొందుతూ ఆమె మృతి చెం దినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ కాల్పుల ఘటనతో హర్‌సిమ్రత్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆమె అమాయకురాలని పోలీసులు స్పష్టం చేశారు. రెండు వాహనాల మధ్య జరిగిన గొడవలో ఈ దుర్ఘటన జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనా స్థలం నుంచి లభించిన వీడియో ఆధారంగా, నల్ల కారులోని ప్రయా ణికుడు తెల్ల కారుపై కాల్పులు జరిపినట్లు గుర్తిం చారు. ఘటన అనంతరం రెండు వాహనాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. హర్‌సిమ్రత్ రంధావా మృతి పట్ల టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది.
హర్‌సిమ్రత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఘటనపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు హామిల్టన్ పోలీసులు వెల్లడించారు. ఘటనపై సమాచారం తెలిసిన వారు లేదా డ్యాష్ కెమెరా ఫుటేజీ ఉన్నవారు తమను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తండ్రి మృతదేహం వద్ద ప్రేయసిని పెళ్లాడిన తనయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** తమిళనాడు రాష్ట్రంలో ఓ యువకుడు తన తండ్రి మృతదేహం ఎదుట ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. కడలూర్ జిల్లా కవణైకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సెల్వరాజ్ కుమారుడు అప్పు లా చదువుతున్నాడు. అదే కాలేజీలో తనతో పాటు చదువుతున్న విజయశాంతిని ఇష్టపడ్డాడు. ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కానీ, జీవితంలో స్థిరపడ్డ తర్వాత వివాహబంధంలోకి అడుగుపెట్టాలని విషయం పెద్దలకు చెప్పారు. దాంతో ఇరువురి కుటుంబాలు భవిష్యత్‌లో వారి పెళ్లికి ఒప్పుకున్నాయి. అయితే, సెల్వరాజ్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. తన పెళ్లిని తండ్రి చూడాలనుకున్న అప్పు కనీసం ఆయన అంత్యక్రియల సమయంలో మృతదేహం ఎదుట పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. దీంతో తన తండ్రి ఆశీస్సులు పొందేందుకు అప్పు తన ప్రియురాలిని ఒప్పించి మరీ ఆమె మెడలో తాళి కట్టాడు. చావుకు వచ్చిన వాళ్లంతా తీవ్రమైన దు:ఖంలోనే అప్పు పెళ్లిని చూసి వారిని ఆశీర్వదించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# చెన్నైలో నటుడు బాబీ సింహా కారు బీభత్సం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏపిల్19:** తమిళ నటుడు బాబీ సింహా కారు ఈరోజు ఉదయం ఎక్కడుతంగల్ చెన్నై విమానాశ్రయం రోడ్డులో బీభత్సం సృష్టించింది. కారు ఇతర వాహనాలపైకి దూసుకెళ్లడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆరు వాహనాలు ధ్వంసం అయ్యాయి. కారు డ్రైవర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడమే ప్రమాదానికి కారణమని పోలీసులు వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఘటన జరిగిన సమయంలో నటుడు బాబీ సింహా కారులో లేరని పోలీసులు వెల్లడించారు.

# ప్రియుడితో కలిసి భర్త హత్య..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** ఒక మహిళ టీలో ఎలుకల మందు కలిపి భర్తకు ఇచ్చింది. ఆ తర్వాత ప్రియుడితో కలిసి అతడి గొంతునొక్కి హత్య చేసింది. మృతదేహాన్ని సీలింగ్‌కు వేలాడదీసి ఆత్మహత్య చేసుకున్నట్లుగా నమ్మించేందుకు ప్రయత్నించింది. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో అసలు విషయం తెలియడంతో మహిళ, ఆమె ప్రియుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఫతేగంజ్‌లో నివసిస్తున్న కేహర్ సింగ్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. 25 ఏళ్ల రేఖతో 16 ఏళ్ల కిందట అతడికి వివాహం జరిగింది. వారికి నలుగురు పిల్లలున్నారు.కాగా, రేఖకు పింటూ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. కేహర్ సింగ్‌కు ఇది తెలియడంతో ఏడాదిగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్తను హత్య చేసేందుకు రేఖ ప్లాన్ వేసింది. ఏప్రిల్ 13న ఆదివారం రాత్రి టీలో ఎలుకల మందు కలిపి భర్తకు ఇచ్చింది. ఆ తర్వాత ప్రియుడు పింటూను తన ఇంటికి పిలిచింది. వారిద్దరూ కలిసి గొంతు నొక్కి కేహర్ సింగ్‌ను హత్య చేశారు. అనంతరం అతడి మెడకు తాడు బిగించి సీలింగ్‌కు వేలాడదీశారు. మరోవైపు సోమవారం తెల్లవారుజామున తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని రేఖ పెద్దగా ఏడుస్తూ పెడబొబ్బలు పెట్టింది. ఇరుగుపొరుగు వారు ఇది చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. కేహర్ సింగ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా, గొంతు నొక్కి అతడ్ని చంపినట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తేలింది. దీంతో భార్య రేఖను అదుపులోకి ప్రశ్నించారు. ప్రియుడు పింటూతో కలిసి భర్తను హత్య చేసినట్లు ఆమె ఒప్పుకున్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో వారిద్దరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. హతుడి సోదరుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# విద్యార్థులతో మద్యం తాగించిన ఉపాధ్యాయుడు

## సస్పెండ్ చేసిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే గాడి తప్పుతున్నారు. మంచి, చెడుల విచక్షణ మర్చిపోయి ప్రవర్తిస్తూ ఉన్నారు.ఈ క్యాటగిరీ ఉపాధ్యాయులు పిల్లలకు చెడు అలవాట్లు నేర్పుతున్నారు. తాజాగా, ఓ గవర్నమెంట్ టీచర్ విద్యార్థులతో కలిసి మందు సిట్టింగ్ వేశాడు. స్వయంగా ఆయనే పిల్లలకు మందు కలిపి ఇచ్చాడు. చేసిన తప్పుకు శిక్షగా ఉద్యోగం పోగొట్టుకున్నాడు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లోని కత్ని జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లాల్ నవీన్ ప్రతాప్ సింగ్ అనే వ్యక్తి కత్ని జిల్లా, కిర్హానీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం నవీన్ విద్యార్థులతో మందు సిట్టింగ్ వేశాడు. స్వయంగా ఆయనే గ్లాసులో మందు మిక్సింగ్ చేశాడు. పిల్లలతో మందు తాగించాడు. శుక్రవారం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జిల్లా వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. పిల్లలతో మందు సిట్టింగ్ వేసిన టీచర్‌పై విమర్శలు మొదలయ్యాయి. నెటిజన్లు తీవ్ర స్థాయిలో అతడిపై మండిపడుతున్నారు. ఆ వీడియో కలెక్టర్ దిలీప్ కుమార్ యాదవ్ దృష్టికి కూడా వెళ్లింది. సంఘటనపై ఆయన సీరియస్‌గా స్పందించారు. నవీన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ఓపీ సింగ్‌ను ఆదేశించారు. ఓపీ సింగ్ విచారణ జరిపిన అనంతరం.. నవీన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై ఓపీ సింగ్ మాట్లాడుతూ ఈ వీడియో అధికారుల దృష్టికి వచ్చింది. అతడ్ని లాల్ నవీన్ ప్రతాప్ సింగ్‌గా గుర్తించాము. వెంటనే ఉద్యోగం నుంచి తీసేశాము అని వెల్లడించారు.

# డ్రగ్స్ కేసులో మలయాళ నటుడు చాకో అరెస్టు, బెయిల్



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రముఖ మలయాళ నటుడు షైన్ టామ్ చాకోను కేరళలోని ఎర్నాకుళం పోలీసులు డ్రగ్స్ కేసులో శనివారం అరెస్టు చేశారు. ఇటీవలే నాన్సి అనే మలయాళ నటి చాకోపై డ్రగ్స్‌కు సంబంధించిన ఆరోపణలు చేయడం తెలిసిందే. సినిమా సెట్‌లో చాకో డ్రగ్స్ సేవించేవాడని ఆ నటి ఆరోపించిన వెంటనే దీనిపై రంగంలో దిగిన ఎర్నాకుళం పోలీసులు శుక్రవారం ఆయన వుండే ప్రాంతానికి వెళ్లి తనిఖీలు చేబట్టారు. అయితే ఆ సమయంలో ఆయన పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోగా శనివారం తిరిగి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యాడు. చాకోను ఎర్నాకుళం నార్త్ పోలీసులు అరెస్టు చేశారు. అ నంతరం చాకో కాల్ డిటేల్‌ను పరిశీలిస్తున్నారు. ఆయన సన్నిహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. చాకోపై ఎన్‌డిపి ఎస్‌లోని 27, 29 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. చాకో వద్ద డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నదీ? లేనిది? తెలియరావడంలేదు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్త నమూనాలను సేకరించారు.అయితే ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది.

# ఆడబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో దేశ ప్రజలకు చెప్పాలి

## మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్



**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో పట్టుబడ్డ రూ.500 కోట్లు ఎక్కడి నుంచి వచ్చా యన్న విషయంపై కేంద్రప్రభుత్వం దేశప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. మన్కీ బాత్తో చేస్తారో లేదా ఆలిండియా రేడియోలో చెప్తారో అది మీ ఇష్టమన్నారు. వాజ్ పేయి ప్రధానిగా ఉన్న సమయంలో మాయవతి ఇంట్లో రూ. 5లక్షలు ఉంటే, సిబిఐ పట్టుకొని, కేసు పెట్టిందని గుర్తుచేశారు. ప్రస్తుతం జడ్జి ఇంట్లో దొరికిన డబ్బు ఎవరిచ్చారు? ఎలా బయట పడిందన్న విషయాలపై ఆరా తీయాల్సిన సిబిఐ, ఈడి, ఐటి, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్ సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో ఎస్సి, ఎస్టి, ఒబిసి, మైనార్టీలపై దాడులు, హత్యలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ హత్యను యాక్సిడెంట్‌గా మారుస్తున్నారని, ఆయన ఆల్కహాల్ తీసుకొన్నట్లు పోస్టుమార్టం రిపోర్టులో లేదన్నారు. దేశమంతా ముస్లింలు ఆందోళనబాట పట్టారన్నారు. ఎస్సీలకు 15 శాతం, ఒబిసిలకు విద్య, ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్సే దేనన్నారు. కర్నాటక ప్రభుత్వ తరహాలో తెలంగాణ, ఏపిలో ఎస్సి, ఎస్టిలకు 24శాతం, ఒబిసిలకు 15 శాతం ప్రభుత్వ కాంట్రాక్టు పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకపక్షం, ప్రతిపక్షం మధ్య వైషమ్యాలు దేశానికి మంచిది కాదని చింతా మోహన్ పేర్కొన్నారు. సమావేశంలో టిపిసిసి కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఢిల్లీ క్యాపిటల్‌పై 7 వికెట్ల తేడాతో గుజరాత్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. సొంతగడ్డపై రెచ్చిపోయిన శుభ్‌మన్ గిల్ సేన టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్‌కు షాకిచ్చింది. భారీ ఛేదనలో వికెట్ కీపర్ జోస్ బట్లర్(97) విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించడంతో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు విఫలమైనా బట్లర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(43)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 119 రన్స్ జోడించడంతో ఐపీఎల్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించింది గుజరాత్. ఫలితంగా టేబుల్ టాపర్‌కు రెండో ఓటమి ఎదురైంది. 204 పరుగుల లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్(97 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఛేదనలో గుజరాత్‌కు ఆదిలోనే పెద్ద షాక్ తగిలింది. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్(7)ను కరుణ్ నాయర్ రనౌట్ చేశాడు. దాంతో, 14 పరుగులకే తొలి వికెట్ పడింది. ఆ తర్వాత సాయి సుదర్శన్(36) అండగా జోస్ బట్లర్(97 నాటౌట్) ఢిల్లీ బౌలర్లను ఉతికేశాడు. వీళ్లిద్దరూ రెండో వికెట్‌కు 60 రన్స్ జోడించి గుజరాత్‌ను పటిష్ట స్థితిలో నిలిపారు. అయితే.. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని కుల్దీప్ యాదవ్ విడదీశాడు. డేంజరస్ సుదర్శన్‌ను ఔట్ చేసి ఢిల్లీకి రెండో వికెట్ అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన 15వ ఓవర్లో రెచ్చిపోయిన బట్లర్ వరుసగా 4, 4, 4, 4, 4 బాది 20 రన్స్ పిండుకున్నాడు. దాంతో, గుజరాత్ గెలుపు వాకిట నిలిచింది. విజయానికి 11 పరగుల దూరంలో రూథర్‌ఫోర్డ్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రాహుల్ తెవాటియా(6) ఆఖరి ఓవర్లో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత బంతికి వైడ్ రూపంలో 5 రన్స్ వచ్చాయి. దాంతో, గుజరాత్ ఖాతాలో ఐదో విజయం చేరింది. అంతకు ముందు గుజరాత్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఢిల్లీ బ్యాటర్లు సమిష్టిగా కదం తొక్కారు. అక్షర్ పటేల్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా, ఓపెనర్ కరుణ్ నాయర్(31) మరోసారి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖర్లో ఫినిషర్ అశుతోష్ శర్మ (37) సిక్సర్ల మోతతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. దాంతో, ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులుచేసింది.ఓపెనర్లు అభిషేక్ పొరెల్(18), కరుణ్ నాయర్(31)లు మరోసారి శుభారంభం ఇచ్చి భారీ స్కోర్‌కు పునాది వేశారు. అయితే అర్షద్ ఖాన్ డేంజరస్ పొరెల్‌ను ఔట్ చేసి గుజరాత్‌కు బ్రేకిచ్చాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(28) ఉన్నంత సేపు ధనాధన్ ఆడాడు. కరుణ్‌తో కలిసి వేగంగా ఢిల్లీ స్కోర్ బోర్డును నడిపిస్తున్న రాహుల్‌ను ప్రసిధ్ కృష్ణ ఎల్బీగా వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే నాయర్‌ను ఔట్ చేసి ఢిల్లీకి షాకిచ్చాడు. అయితే ట్రిస్టన్ స్టబ్స్(31)జతగా అక్షర్ పటేల్(39) రెచ్చిపోయాడు. వీళ్లిద్దరూ ధాటిగా ఆడడంతో ఢిల్లీ 10 ఓవర్లకు 3వికెట్ల నష్టానికి 105 రన్స్ చేసింది. రషీద్ ఖాన్‌ను ఉతికేసి వీళ్ల తలా ఒక సిక్సర్ బాదారు.

## 23న పదోతరగతి ఫలితాలు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఈ నెల 23వ తేదీన విడుదల చేసేందుకు పాఠశాల విద్యా శాఖ పూర్తిరంగాన్ని సిద్ధం చేసుకుంది 2024-25 విద్యా సంవత్సరానికి టెన్త్ పబ్లిక్ పరీక్షలకు 6 లక్షల 19 వేల 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంగ్లిష్ మీడియంకి సంబంధించి 5 లక్షల 64 వేల 64 మంది, తెలుగు మీడియం వాళ్ళు 51 వేల 69 మంది పరీక్షలు రాశారు. టెన్త్ పరీక్షా ఫలితాలను మనమిత్ర వాట్సప్ నంబర్లోనూ (9552300009) విద్యార్థులు పొందేందు అవకాశం కల్పించారు..ఇక ఇప్పటికే పదో తరగతి పరీక్ష ఫలితాలు రాకున్నప్పటికీ ఫస్ట్ ఇయర్ ప్రవేశాల ప్రక్రియను సైతం ప్రభుత్వ నిర్వాహకు నోటిఫికేషన్ జారీ చేసింది.దాంతో ఇంటర్లో ప్రవేశానికి ఏప్రిల్ 1వ తేదీ నుంచే దరఖాస్తులు ఇస్తున్నారు.



## ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

### హోంమంత్రి వంగలపూడి అనిత..

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి జిల్లాకో సైబర్ పోలీస్ స్టేషన్ను ఏర్పాటు చేస్తామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మహిళా పోలీసుల ద్వారా అవగాహన పెంచి నేరాల పట్ల ప్రతి కుటుంబాన్ని జాగృత చేస్తామని తెలిపారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పోక్సో కేసులను వేగంగా దర్యాప్తు చేసి శిక్షపడేలా చేస్తున్నామన్నారు.ఏళ్లకేళ్లు దాటినా శిక్షపడని స్థాయి నుంచి 4.5నెలల్లోనే శిక్షపడేలా కృషి చేస్తున్నామన్నారు.ప్రాసిక్యూషన్ విభాగం అందిస్తోన్న సహకారం వల్లే ఇదిసాధ్యమవుతోందన్నారు..పోలీస్ శాఖ, న్యాయ విభాగాల సమన్వయంతో వేగంగా శిక్ష అమలు చేయడం సాధ్యమవుతుంగదన్నారు.చార్జ్ షీట్ ఫైల్ అయ్యాక ఆధారాలను సేకరిస్తేనే శిక్షపడడం సాధ్యమవుతుందన్నారు.గత ఐదేళ్లలో సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్, బాడీ వార్న్ కెమెరా వ్యవస్థల విధ్వంసం చేసారన్నారు.రూ.1012 కోట్లు ఖర్చు పెట్టి కూటమి ప్రభుత్వం పునరుద్ధరణ చేసిందన్నారు.సీసీ కెమెరాల ద్వారా 70 శాతం కేసులలో నిందితులను పట్టుకోవడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం కల్పించిన .టెక్నాలజీ వసతుల ద్వారా పోలీసుల్లో కొత్త ఉత్తేజం నెలకొందన్నారు...నిందితులను పసిగట్టడంలో సీసీటీవీ కీలక పాత్ర అన్నారు.ప్రతి జిల్లా ఎస్పీ పరిధిలో 510వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనిసిందిగా లక్ష్యం నిర్దేశించామన్నారు.ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలని కోరుతున్నామన్నారు.నేర విచారణ, బాధితులకు న్యాయం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం ఉందన్నారు. డ్రోన్ వచ్చే పేకాట రాయుళ్ళు, తాగుబోతులు,మోసగాళ్ళు భయపడే పరిస్థితిలో పోలీసులు పని చేస్తున్నారు. కోటప్పకొండలో డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా నిఘా సాధ్యమైంది..బాపట్లలో 16 కిలోమీటర్ల పరిధిలో తీరం, బీచ్ ల నేపథ్యంలో పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వీకెండ్ లో పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.గజ ఈతగాళ్ళను గుర్తించి ఎస్టీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పిస్తామన్నారు.జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా వచ్చిన ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలో 10 చోట్ల కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తాం..మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శలు తీరు వారి సంస్కారానికి నిదర్శనమన్నారు.. పోలీస్ విభాగంలోని సాంకేతిక బృందాలను మరింత నైపుణ్యమంచింది బలోపేతంగా మారుస్తామన్నారు. ..ప్రైవేట్ బృందాల సహకారంత తీసుకుని సైబర్ నేరాలను నియంత్రిస్తాం.. 95 బ్యాచ్ సీఐలకు డీఎస్పీ లుగా ప్రమోట్ చేసే విషయంలో కోర్టు నుంచి ఇబ్బేఓ ఊరట లభించిందన్నారు. సూపర్ న్యూమరీ పోస్టులపైనా కూడా దృష్టి పెడతామన్నారు.గత ఐదేళ్లలో పోలీసు రిక్రూట్ మెంట్ జరగలేదన్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించిన సమస్యలను అధిగమించి 6వేల మంది నియామకం చేపడుతున్నా మన్నారు., ఏ శాఖకు చెందిన వారో కూడా చెప్పకుండా ఐదేళ్ల పోలీసుల సేవలు వినియోగించుకున్నారు, వాటిని సరిచేస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## సిఆర్ఓ సమగ్ర పునర్వ్యవస్థీకరణ

### -2047 మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా అభివృద్ధి



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని దశాబ్ధాల క్రిందట అప్పటి అవసరాలకు, భక్తుల సంఖ్యకు తగ్గట్లు నిర్మించిన గదుల కేటాయింపు కేంద్రీయ విచారణ కార్యాలయం(సిఆర్ఒ)బ వనాలను సమగ్ర పునర్వ్యవస్థీకరణ చేయనున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామల రావు తెలిపారు. రోజురోజుకూ పెరిగి పోతున్న భక్తుల సంఖ్యతో తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారన్నారు. రద్దీ సమయంలో సామాన్యభక్తులు, ఇతరత్రా సిఫార్సు లేఖలతో వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటంతో సిఆర్ఒ భవనాలను 2047 విజన్ అనుగుణంగా మాస్టర్‌ప్లాన్ అమలుచేయనున్నామన్నారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అర్కిటిక్చర్ ఆర్కిటెక్ డాక్టర్ జి,కార్తీక్, టిటిడి సిఇ సత్యనారాయణ, టిటిడి పట్టణప్రణాళిక డిజైన్ నిపుణుడు రాముడు, తిరుమల ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇఒ హరీంధ్రనాథ్, విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి ఆయన అన్నమయ్యభవనంలో కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై సమీక్షించారు. తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా కేంద్రీయ విచారణ కార్యాలయంలో మెరుగైన వసతులు కల్పించాలని యోచిస్తున్నామన్నారు. సిఆర్ఒ వద్ద ఉన్న భక్తులకు వసతి, దర్శన టిక్కెట్లు, ఇతర అవసరమైన సేవలను అందించే ప్రధాన కేంద్రంగా పనిచేస్తోందని, భక్తుల రాకపోకలను సులభతరం చేయడం, ఆధ్యాత్మిక మహత్యాన్ని, పర్యావరణానికి అనుగుణమైన నగర ప్రణాళికా సూత్రాలను సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రత్యేక క్యూలైన్లు ,భక్తులు వేచివుండే ప్రాంతాలు, ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. సిఆర్ఒ భవనాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, అలాగే వచ్చే కొన్ని దశాబ్ధాల అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ఇఒ స్పష్టం చేశారు.

## ఎస్వీ సర్వశ్రేయ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్టలలో ఎస్వీ సర్వశ్రేయట్రస్ట్‌కు దాత విరాళమందించాడు. బెంగుళూరుకు చెందిన బిఎంకె నగేశ్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి 10లక్షలు రూపాయలు డిడిని విరాళంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందించారు.

## గేదెలను ఢీకొని పట్టాలు తప్పిన గూడ్స్

### - ఆగిన రైళ్ల రాకపోకలు



**బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** మండలంలోని వెందోడు రైల్వేస్టేషన్ పరిధిలోని జయంపు పిగిలాం కొత్తపాలెం గ్రామం వద్ద గూడ్స్ రైలుపట్టాలు తప్పింది. రైల్వే ట్రాక్ పై పది గేదలు వరకు అడ్డం రావడంతో వాటిని ఢీకొని పట్టాలు తప్పింది. తిరుపతి నుండి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు గేదెల అడ్డం రావడంతో ఒక చక్రం పట్టాల కింద దిగింది. తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు రైల్వే అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో గంటల పాటు రైళ్ల రాకపోకలునిలిచి పోయాయి. రేణిగుంట నుండి హుటాహుటిన క్రేన్‌ను తీసుకొచ్చి గూడ్స్ బోగిని పట్టాపై పెట్టి పంపి వేశారు. గంటసేపటికి వెంకటగిరి గూడూరు మార్గంలో రైళ్ల రాకపోకలు యధావిధిగా జరిగాయి.

## తహసిల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

### - లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్ఓ, తాసిల్దార్‌లు



**సదుం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** రీ సర్వేలో తప్పుగా పడిన భూమికి నెంబర్లు సరిదిద్దమని అడిగితే లంచం డిమాండ్ చేసిన వీఆర్వోను తాసిల్దార్ను ఏసీబీ అధికారులు శనివారం మధ్యాహ్నం దాడులు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ ఏ ఎస్ పి జెస్సీ ప్రశాంతి డిఎస్పి విమల కుమారిల వివరాల మేరకు సదుం మండలం అమ్మగారి పల్లె పంచాయతీకి చెందిన షఫీ ఉల్లాకు సంబంధించి 2023లో జరిగిన రీ సర్వేలో ఐదు ఎకరాల 60 సెంట్లు పొలం ఐదు ఎకరాల 83 సెంట్లుగా నమోదయినట్లు దానిని సరి చేయమని పలుమార్లు విఆర్ఓ చుట్టూ తిరిగినట్లు చెప్పారు. దాంతోపాటు ఆ భూమి సెటిల్మెంట్ అయితే అసైన్మెంట్ భూమిగా నమోదయింది దీనిని మార్చాలని పలుమార్లు రైతు విజ్ఞప్తి చేసినారు.అయితే తనకు ఒకటిన్నర లక్ష డబ్బు ఇస్తే చేసి పెడతానని వీఆర్వో మహబూబ్ బాషా, ఇన్చార్జి తాసిల్దార్ మారహుస్సేన్ లు డిమాండ్ చేసినట్లు దానితో రైతు విసిగిపోయి ఏసీబీ ని ఆశ్రయించారు. ఈ మేరకు శనివారం తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతు డబ్బులు అందజేస్తుండగా ఏసీబీ వాళ్ళు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇరువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఏసీబీ దాడులు విషయం తెలుసుకున్న పలు రైతులు తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి తాము కూడా వీఆర్ఓలకు, డిటికు పలుమార్లు డబ్బులు అందజేశామని ఫోన్ ఫే ద్వారా వేశామని అయితే తమ సమస్యలు పరిష్కరించలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై ఏసీబీ అధికారులు సత్వరమే తమకు ఫిర్యాదు చేస్తే పరిష్కరించే వారిమని చెప్పారు.

## రైతులకు 50 వేల కొత్త కనెక్షన్లు

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు 50 వేల కొత్త కనెక్షన్లను ప్రభుత్వం ఇవ్వనుంది. వాటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని డిస్కంలను ఆదేశించింది. వాటికోసం సుమారు 450 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. కనెక్షన్ల మంజూరు కోసం అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఇతర మెటీరియల్‌ను డిస్కంలు సమకూర్చు కుంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కనెక్షన్లను పూర్తి చేయాలనికూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కొక్క రైతుకు 5 హార్స్‌పవర్ మోటారును వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ లెక్కన ఒక 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ముగ్గురు రైతులకు కనెక్షన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఒక్కో కనెక్షన్‌ను సగటున 5 స్తంభాలను వినియోగించాలి. వాటిలో మూడు స్తంభాలు వాటికి అవసరమైన మెటీరియల్‌ను డిస్కం ఉచితంగా అందించాలి. అంతకుమించి అవసరమైతే మాత్రం ఖర్చును రైతు భరించాలి. దానికి అవసరమైన కండక్టర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు , ఇతర మెటీరియల్, లేబర్ ఖర్చులు కలిపి సుమారు రూ.2.5 లక్షల వరకు అవుతుంది. అంటే ఒక్కొక్క రైతుకు ఇచ్చే కనెక్షన్‌కు ప్రభుత్వం సగటున రూ.85 వేల వరకు ఖర్చు చేయాలి. ఏజెన్సీ ఏరియా, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం దగ్గర ప్రతి రైతుకు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాల్సి వస్తుంది. అలాంటి చోట కనెక్షన్‌కు రూ.2.5 లక్షల చొప్పున ఖర్చు అవుతుంది.

## సిఎంగా, విపక్షనేతగా చంద్రబాబు చేసిన ప్రసంగాల సంకలనాల ఆవిష్కరణ

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి జయప్రద ఫౌండేషన్ ప్రచురించిన 2 పుస్తకాలను సభాపతి అయ్యన్నపాత్రుడు ఈ నెల 20న శా సనసభ కమిటీ హాల్‌లో ఆవిష్కరించనున్నారు. మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, సీనియర్ పాత్రికేయులు విక్రమ్ పూల వీటిని రూపొందించారు. చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు పేరుతో ప్రచురించిన రెండు సంపుటాలను ఆవిష్కరిస్తారు.

## అకాల వర్షాలతో అరటి తోటలు ధ్వంసం

**ఏప్రిల్ 19 ప్రభాతవార్త అర్బన్, రాజంపేట :** అకాల వర్షాలతో అన్నమయ్యజిల్లాలో సాగుచేసిన అరటి తోటలు ధ్వంసం అయ్యాయి. శుక్రవారం రాత్రి ఈదురుగాళ్లు ,వర్షం తాకిడికి రాజంపేట, పుల్లంపేట మండలాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. రాజంపేట మండలంలోని మిట్టమీద పల్లె, కొల్లావారిపల్లె, మేకవారిపల్లె, పోలి,వరదయ్యగారి, మండల కేంద్రమైన పుల్లంపేట గ్రామాలలో అరటి తోటలు నేలకూలాయి. ప్రాథమిక సమాచారం మేరకు 250 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నట్లు తెలిసిందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు. అంత ఇష్టం సుమారు ఐదు కోట్ల దాకా పంట నష్టం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.116 మంది రైతులు పంటను నష్టపోయారని తెలిపారు. ఇప్పటికే ఆయా మండలాలలో స్థానిక ఉద్యానవన శాఖ అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు. ఇదిలా ఉండగా దెబ్బతిన్న అరటి తోటలను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు జగన్మోహన్ రాజు శనివారం పరిశీలించారు. పంట నష్టం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లి ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని,టీడీపి గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, పలు రైతులు పాల్గొన్నారు.



మేకవారిపల్లెలో దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలిస్తున్న టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

## మెగా డిఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి పెంపు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మెగా డీఎస్సీ అభ్యర్థులకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మంచికబురు తెలిపింది. అభ్యర్థుల వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు అధికారికంగా ఉత్తర్వులు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.42 ఏళ్ల నుంచి 44 సంవత్సరాలకు పెంచుతూ ఉత్తర్వులిచ్చింది. వయోపరిమితి పెంపు ఈ మెగా డీఎస్సీకి మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. కటాఫ్ తేదీని 2024 జులై 1గా నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. స్థానికులతోనే 80 శాతం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుంది.

## వెంకన్న సేవలో సినీనటులు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సినీనటులు శుభం చిత్ర బృందంతో కలసి నటిసమంత, డ్రాగన్ చిత్ర బృందంతో కాయాదులోహార్ శనివారం వేకువజామున సుప్రభాతసేవలో స్వామివారిని దర్శించుకున్నారు. అందరికీ మంచి జరగాలని వేడుకున్నామన్నారు. ఆలయ అదికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన సమంతతో అభిమానులు సెల్ఫీలు దిగేందుకు, చూడటానికి ఉత్సాహం చూపారు.

## తిరుమలను పరిశుభ్రంగా ఉంచుదాం

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం,ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్ర క్షేత్రాలలో తిరుమల ఒకటని, తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. భక్తులు తిరుమలలో, తిరుపతికి తిరుగుప్రయాణంలో ఘాట్‌రోడ్లలో చెత్త విసరడం, వ్యర్థాలు, ఇతరత్రా వినియోగంలోలేని వస్తువులను విసరడం మానుకోవాలని ఆయన కోరారు. రోడ్లపై చెత్త విసరకుండా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రావికమతం బ్రాంచ్, డి.నెం.1, మెయిన్ రోడ్డు, రావికమతం, అనకాపల్లి-531025.
ఫోన్ : 08934-226688, ఇ-మెయిల్ : ubin0819182@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

టు:
1 శ్రీ సానుబిల్లి అప్పలనాయుడు, తండ్రి: యస్. అప్పలస్వామి, హెచ్. నెం: 5-99, దాసరయ్యపాలెం, రావికమతం మండలం, గుడివాడ, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531025 (ఋణగ్రహీత).
2 శ్రీ సానుబిల్లి గణేష్, తండ్రి: యస్. అప్పలనాయుడు, హెచ్. నెం: 5-99, దాసరయ్యపాలెం, రావికమతం మండలం, గుడివాడ, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531025 (సహ-ఋణగ్రహీత).
3 శ్రీ. సానుబిల్లి సూర్యనారాయణ, తండ్రి: యస్. అప్పలనాయుడు, డి.నెం: 44-16-7/9, చిన్నవీధి, అన్నపూర్ణమ్మ పేట, రాజమండ్రి అర్బన్, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533101 (సహ-ఋణగ్రహీత).
డియర్ సార్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి వసూలు కొరకు శ్రీ సానుబిల్లి అప్పలనాయుడు కు చెందిన ఆస్తి అమ్మకం.
బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును నోటీసులో తెలిపిన నిర్ణీతకాలంలోగా చెల్లించవలసినదిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రావికమతం బ్రాంచ్, డోర్ నెం.1, మెయిన్ రోడ్డు, రావికమతం, అనకాపల్లి జిల్లా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారు మీకు డిమాండ్ నోటీసు తేది 13.12.2024న జారీచేసినారు. అయినప్పటికీ మీరు సదరు నోటీసులో సూచించిన నిర్ణీత కాలంలోగా బకాయి మొత్తము చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 6 / 8 వ రూలుతో కూడిన సదరు చట్టం 13(4) సెక్షన్ క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి గారు ఆస్తిని తేది 29.03.2025న స్వాధీన పరచుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీన పరచుకున్న తరువాత కూడా మీరు బ్యాంకు యొక్క బకాయి మొత్తము చెల్లించలేదు. అందుచేత ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించవలసిన అవసరం ఉంటుంది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరములు మీకు విడిగా తెలియజేయబడతాయి.
కావున, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా మీరు బ్యాంకు వారికి చెల్లించవలసిన బకాయి మొత్తముతో పాటు దానిపై తదుపరి వడ్డీ, బ్యాంకు వారికి సంభవించిన ఖర్చులు, ఛార్జీలు & వ్యయాలు చెల్లించినచో, ఆస్తి అమ్మకంపైన తదుపరి చర్యలు చేపట్టబడవు & సదరు చట్టం 13(8) సెక్షన్ పరిధిలో మీ [illegible]
షెడ్యూలు ఆస్తి వివరములు
[illegible]
తేది: 07.04.2025
ప్రదేశం: రావికమతం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## దుర్గమ్మ ఆలయంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి అనుగుణంగా పరిసరాలు స్వచ్ఛంగా వుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి పలువిభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఇఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది, అధికారులకు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలు ప్రదేశాలు శుభ్రం చేశారు.

**- దుర్గమ్మకు సంగీతార్చన:**

దుర్గమ్మ ఆలయంలో శనివారం కళావేదికపై భక్తనారద గాన సభ బృందం గాత్ర కచేరిని అద్భుతంగా చేశారు. రెండు గంటలపాటు డా ఆకురాతి కోదండ రామయ్య పలు అమ్మవారి కీర్తనలతో భక్తులను భక్తిసాగరంలో ఓలలాడించారు. దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటోలను అందించారు.

## చేనేత హస్తకళల రంగ సలహాదారుగా సుచిత్ర ఎల్ల

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేత హస్తకళల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ఎండీ సుచిత్ర ఎల్ల నియమితుల య్యారు. ఈ రోజు ఆమె కార్యాలయంలో అధికారులను సంస్థ గురించి సమాచారాన్ని అడిగి తెలుసు కున్నారు. విజయ వాడలోని ఆప్కో కార్యాలయంలో ఆమె నిన్న బాధ్యతలు స్వీకరించారు. ఎంతో ప్రాధాన్యం కలిగిన రంగానికి తనను సలహాదారుగా నియమించినందుకు ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రంగం అభివృద్ధికి తన ఆలోచనలు లక్ష్యాలను వెల్లడించారు. రాష్ట్రంలో చేనేత రంగం అంటే కేవలం దారాఉ వస్త్రాలు మాత్రమే కాదు .దాని వెనుక అద్భుత నైపుణ్యాలు, వారసత్వం ఉన్నాయి అని పేర్కొన్నారు. ప్రతి హ్యాండ్లూమ్ క్లస్టర్ పరిధిని విస్తరించడం ఆధునిక పోకడలకు అనుగుణంగా డిజైన్లు రూపొందించేలా చూడటం ప్రపంచవ్యాప్తంగా ఆ రంగాల్లో వస్తున్న మార్పులపై చేనేత కళాకారులకు అవగాహన కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడం లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం ఆమె ఆప్కో ఉద్యోగులతో సమావేశమయ్యారు.

లేపాక్షి షోరూమ్‌కు చేరుకుని హస్త కళాఖండాన్ని పరిశీలించారు. ఆమె వెంట చేనేత , హస్తకళల విభాగం కమిషనర్ రేఖారాణి ఉన్నారు. సుచిత్ర ఎల్ల రెండేళ్లపాటు సలహాదారుగా కొనసాగుతారు. భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు, ఎండీగా ఆమె విజయవంతమైన పారిశ్రామికవేత్తగా నిలిచారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ఉన్న ఆమె, భారత పరిశ్రమల సమాఖ్య దక్షిణ భారత విభాగం ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు.



చేనేత హస్తకళల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర ఎల్ల

## కృష్ణాజలాల వివాదంపై జూన్ 23న విచారణ

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజలాల వివాదంపై జూన్ 23న సుప్రీంలో విచారణ జరుగనున్నది. కృష్ణా జలాల పంపకానికి సంబంధించి పలు కేసులను రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసింది. ఆ కేసుల్లో ఈ విచారణ జరుగున్నది. బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో ప్రస్తుతం ఏపీ.టీజీ రాష్ట్రాలు తమ వాదనలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం ట్రిబ్యునల్ సభ్యులు తెలంగాణా వాదనలు వింటున్నారు. ఆ తరువాత ఏపీ వాదనలు ట్రిబ్యునల్ వింటుంది.మే మొదటి వారంలో ఈ వాదనలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో 811 టిఎంసిల నీటి కేటాయింపుల అంశంపై బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్రం కోరుతోంది. ఈ తీర్పు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంపిలు, తెలంగాణాకు 299 టిఎంసిల నీటిని పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన దాఖలు చేసిన కేసుకు సుప్రీంకోర్టు 1230వ నెంబర్‌ను కేటాయించింది. ఆ కేసు జూన్ 23న విచారణకు రానుంది. ఈ కేసులో ఇప్పటికే ముకుల్ రోహిత్గీ, జయదీప్ గుప్తా, ఉమాపతి, ఎపి ఎజి తదితరులు వాదనలు వినిపిస్తున్నారు. మే నెలలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అదనంగా మరో ముగ్గురు న్యాయవాదులను నియమించాల్సి ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.

త్వరలో నియామకాలు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాల్సి వచ్చినప్పుడు తాము వాదనలు వినిపిస్తామని చెప్పారు. దీనిపై ఇప్పటికే 666 నెంబరుతో కేసు నడుస్తోందని పేర్కొన్నారు. ఈ కేసు మే 7, 8, 9 తేదీల్లో విచారణ జరిగే అవకాశం ఉందని తెలిపారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank
సర్కిల్ శాస్త్ర సెంటర్, డి.నెం.9-13-45/2/9/1, [illegible] విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి హౌసింగ్ లోన్ & హౌసింగ్ లోన్ ఓవర్‌డ్రాఫ్ట్ - ఖాతా నెం. 072800NC00003047 & ఖాతా నెం. 0728009900000599 శ్రీ మత్తుర్తి చిట్టిబాబు పేరున పొందిన ఋణసౌకర్యానికి సంబంధించి ఋణగ్రహీత: శ్రీ మత్తుర్తి చిట్టిబాబు మరియు హామీదారు శ్రీ రాయల రవి కృష్ణమూర్తి గార్లను నోటీసులో ఉదహరించబడిన తేది. 29.01.2025 నాటికి బకాయి హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 072800NC00003047 క్రింద రూ. 8,62,014.06, హౌసింగ్ లోన్ ఓవర్‌డ్రాఫ్ట్ అకౌంట్ నెం. 0728009900000599 క్రింద రూ. 10,19,130.33 కలిపి మొత్తం రూ. 18,81,144.39 (అక్షరాల పద్దెనిమిది లక్షల ఎనభై ఒక వేల నూట నలభై నాలుగు రూపాయలు మరియు ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 30.01.2025 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 29.01.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది (తేది. 27.01.2025న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).
ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 15.04.2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత లు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.
ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి తేది. 29.01.2025 నాటికి బకాయి రూ. 18,81,144.39 (అక్షరాల పద్దెనిమిది లక్షల ఎనభై ఒక వేల నూట నలభై నాలుగు రూపాయలు మరియు ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు తేది. 30.01.2025 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.
తనఖాపెట్టిన ఆస్తి వివరములు:
శ్రీ మత్తుర్తి చిట్టిబాబు పేరున గల ఆస్తి : కాకినాడ యస్ఆర్ఓ & కాకినాడ మండలం-533003, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ద్వారకానగర్, వార్డ్ నెం. 29, సర్వే నెం. 57, ఇంటి డి.నెం. 63-2-5, పాత డి.నెం. 63-2-12 (డాక్యుమెంట్ ప్రకారం) కలిగిన 217 చ॥గ॥ల రెసిడెన్షియల్ స్థలంతో అందులోని ఇల్లు. ఆస్తికి హద్దులు: తూర్పు: రోడ్డు – 30 అ॥లు, పడమర: వై. రామజ్యోతి యొక్క ఇల్లు & స్థలం – 30 అ॥లు, ఉత్తరం: సూరి బాబు యొక్క ఇల్లు & స్థలం – 65 అ॥లు, దక్షిణం: జి. గోపాలం & సన్నిధి రాజు బాల యొక్క ఇల్లు & స్థలం – 65 అ॥లు.
తేది: 15.04.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్


## శివయ్య సేవలో సమంత - రాహుకేతు దోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త** ప్రముఖ చలనచిత్ర కథానాయిక,నిర్మాత సమంత కుటుంబసభ్యులతో శనివారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఇప్పటి వరకు చలన చిత్రనటిగా ఉన్న సమంత తొలి సినిమా నిర్మాత అయ్యారు. ఆమె నిర్మించిన శుభం సినిమా విజయవంతం కావాలని వాయులింగేశ్వరుని పూజించుకున్నారు. ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయం వద్దకు రాగా ఇక్కడి సిబ్బందిని తాను రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ప్రోటోకాల్ ఎఇఓ సతీష్‌మాలిక్, పిఆర్ఓ రవిలు ఆమెకు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్టు(రూ.5000)లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని సన్నిధిలో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. శనివారం శనీశ్వరునికి నిర్వహిస్తున్న ప్రత్యేకాభిషేకాల్లో సమంత పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

## రేణిగుంటలో అత్యధికంగా 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో ఎండలు మంటలు పుట్టిస్తున్నాయి,ఇంట్లోంచి బయటకు అడుగుపెట్టాలంటనే జనం భయపడుతున్నారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా బిపి, షుగర్, గుండె జబ్బులున్న వ్యక్తులు ఎండలో తిరగొద్దని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండల చేయరాదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ, ఖర్చీఫ్ కట్టుకోవాలని, గొడుగు ఉపయోగించాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అకస్మాత్తుగా పిడుగులతో పడే వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంటలో అత్యదికంగా 42.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది.శనివారం ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 42.6 డిగ్రీలు,వైఎస్ఆర్ జిల్లా అట్లూరులో 42.3, పల్నాడు జిల్లా కాకాని 41.6డిగ్రీ అన్నమయ్య జిల్లా కంబాల కుంటలో 41.5 డిగ్రీలు. చిత్తూరు జిల్లా నగరిలో 41.4డిగ్రీలు, నెల్లూరు జిల్లా జలదంకిలో 41.3 డిగ్రీలు, నంద్యాల జిల్లా పాలములపాడులో 41.2డిగ్రీలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. 12 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు 19 మండలాల్లో వడగాడ్పులు ఈనెల 20న విజయనగరం జిల్లాల్లో 10మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 2 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వడగాడ్పులు వీచే జిల్లాలో శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 9, మన్యంలో 8, అల్లూరిలో 1 మండలంలోవడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. పాటు ఇతర ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని, రికార్డు సమయంలో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామని అధికారులు తెలిపారు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించిన మహారాష్ట్ర అధికారులను ప్రాజెక్ట్ సిఈ కే నరసింహమూర్తి శాలువా కప్పి సత్కరించారు.

మహారాష్ట్ర అధికారులకు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం గురించి సిఈ కే నరసింహమూర్తి,

ఈఈ డి శ్రీనివాస్, ఏఈఈలు పద్మకుమార్, అనీల్ కుమార్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, డి జీ ఎం మురళి పమ్మి వివరించారు.

# వజ్ర సంకల్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు



### ( చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా)

**ప్రభాతవార్తప్రతినిధి- విజయవాడ** రాజకీయాలంటేనే పరమపద శోపనం(ల్యాడర్)గా వర్ణిస్తారు.ఎన్ని నిచ్చెన్న మెట్లు ఎక్కినా చివరి క్షణంలో పాము కాటువేస్తే,మళ్లీ మొదటి చదరం నుంచే ఆట ప్రారంభించాలి.రాజకీయాలో పడిలేవడం అసాధ్యమనేది రాజకీయ విజ్ఞుల అనుభవ అనంతర ఉవాచ.ఇందుకు నిదర్శనంగా కాంగ్రెస్ పార్టీని చెబుతారు.ఎదురే లేదనుకున్న పార్టీ ఇప్పుడు కనీసం 100 ఎంపీలు గెలుచుకోలేని స్దితిలో ఉంది.ల్యాడరింగ్ క్రీడలో లాజిక్ తెలియక పైకి ఎగబాకలేక కిందకు జారుతుంది.ఇందుకు భిన్నంగా పార్టీ పెట్టిన వాడితోనే కాలగతిలో కలిసిపోతుందనుకున్న తెలుగుదేశం పార్టీకి కీలక రథసారధిగా నిలిచారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. రాజకీయాన్ని వృత్తి .ప్రవృత్తిగా చేసుకుని నాయకుడిగా అంచలంచెల ఎదిగిన నేత ఆయన.సీఎంగా దగ్గర,దగ్గర 15ఏళ్ళు పనిచేసినా, చేస్తున్నా ఆయనతో విశిష్ట వ్యక్తిత్వం.ఎంతటి క్లిష్ట పరిస్దితులైన సమర్దవంతంగా ఎదుర్కొనే స్దిర నాయకత్వ పటిమ.చలింపులేని స్వాభావం ఆయనను ఏపీ ప్రజల్లో ఒక మహానేతగానే నిలిపాంయి. 1978లో క్రియాశీలక రాజకీయాల్లో కాంగ్రెస్‌నేతగా అడుగుపెట్టి ఎంఎల్ఏగా. మంత్రిగా. సినిమాటోగ్రఫీ సంస్ద చైర్మన్ ఆయన కీలక భూమికలను పోషించారు. అప్పటి కాంగ్రెస్ వ్యతిరేక భావజాలం ఎక్కువగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రచురణ మాధ్యమాల అధినేతలు ఆలోచనలో భాగం రూపుదిద్దుకున్న ప్రాంతీయ రాజకీయ పార్టీ రూపకల్పన వ్యూహం.ఆ నాటి అత్యంత జనాదరణ కలిగిన చలనచిత్ర నటుడు ఎన్టీ రామారావు నేతృత్వంలో ప్రజల మధ్యకు వచ్చింది. ఈ పార్టీ పెట్టిన కొద్దినెలలకు జనాదరణ దిశలో దూసుకుని పోతున్నా, పార్టీని పెట్టింది తనకు స్వయానా పిల్లను ఇచ్చిన మామగారు అయినప్పటికి కాంగ్రెస్‌ను వదలిపెట్టలేదు చంద్రబాబు. ఎన్నికల్లో తన మామగారు పెట్టిన పార్టీ అభ్యర్ది చేతిలో ఒడిపోయినా, భంగపడలేదు చంద్రబాబు.అయితే అనంతర పరిణామాల్లో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అమెరికా వెళ్ళిన తరుణంలో అదే ప్రభుత్వంలో రెండవ స్దానంలో ఉన్న నాటి ఆర్ధిక మంత్రి నాదెండ్ల భాస్కరరావు ఊహించని దెబ్బ కొట్టారు.కాంగ్రెస్ మద్దతులో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.ఆ తరుణంలో అమెరికా నుంచి హడావిడిగా వచ్చిన ఎన్టీఆర్‌కు మద్దతుగా జనాన్ని జాగృతం చేయడంలో చంద్రబాబు పరోక్షంగా ఎంతో కృషి చేసారు.పార్టీకి సైదాంతికంగా ఊపిరి పోసిన శక్తుల సహకారంతోనే తిరిగి ఎన్టీఆర్‌ను గద్దె నెక్కించడంలో చంద్రబాబు అత్యంత చాతుర్యం ప్రదర్శించారు. నిజానికి క్యాంపు రాజకీయాలు నడపటంలో నాటి బిజెపి ఎంఎల్ఏ, నేటి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి సహకారంతో ఆయన చేసిన మంత్రాంగం తిరిగి నెల తిరగకుండా రామారావును ముఖ్యమంత్రిని చేసింది. అనంతరం మధ్యంతర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మేజార్టీతో అధికారంలోకి వచ్చింది.పార్టీ ప్రధాన కార్యదర్శిగా చంద్రబాబు తిప్పిన చక్రం ఎంఎల్ఏల్లో ఆయన చాణక్యం పట్ల ఓ బలీయమైన నమ్మకం కలిగించింది.1989లో టీడీపీ ఓటమి పాలైన సందర్భంలో రామారావు అసెంబ్లీలో అడుగుపెట్టడానికి సముఖత చూపని తరుణంలో విపక్షం పక్షాన ఆయన గళంలో అసెంబ్లీలో మారుమ్రోగింది.1994లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వంలో ఆయనది రెండవ స్దానం,బాబు ఆర్దిక మంత్రిత్వశాఖను నిర్వహించే వారు. చిత్రంగా 1995నాటికి నందమూరి తారక రామారావు ద్వితీయ కళత్రం నందమూరి(వీరగంధం) లక్ష్మీపార్వతి ప్రభుత్వానికి కళ తప్పిస్తున్నారనే నేపథ్యంలో చంద్రబాబు రాజకీయంగా ఇది వ్యూహాత్మకమనే అభినందన నడుమ ఎన్టీఆర్‌ను పక్కకు తప్పించి ముఖ్యమంత్రి అయ్యారు.జనం కిక్కురుమనలేదు.కారణం పార్టీ వ్యూహకర్తలను మెప్పించి,ఆయన మామను గద్దెదించారు.చిత్రంగా రామారావు కుటుంబసభ్యులు దాదాపు అందరు ఆయనకు అండగా నిలిచారు.ఆయన పరిపాలనలో అనుసరించి వినూత్న విధానాలు ఆయనకు మంచి గుర్తింపును తీసుకుని వచ్చాయి.రామారావు పెట్టి మద్యం నిషేధాన్ని ఎత్తివేసినా ఈ విషయంలో పెద్ద ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన వ్యూహకర్తలు నోరుమెదపలేదు. కిలో బియ్యం రూ.రెండును ఎత్తివేసినా ప్రజలు ఆయనను వ్యతిరేకించలేదు.చంద్రబాబు సైతం చంద్రబాబు సైద్దాంతికంగా రామారావును ఓన్ చేసుకున్నారనే దిశలో ప్రజలు ఆయనను విశ్వసించారు.రామారావు విషయంలో ఆయన ఏ నాడు,ఆయన అప్రతిష్ఠతకు గురిచేసే ప్రయత్నం అధికారంలో ఉన్నా చేయలేదు. అప్పటికి,ఇప్పటికి ఆయన పార్టీలో ఎన్టీఆర్‌కే ప్రాధాన్యతను ఇస్తారు. ప్రజలు చంద్రబాబునే రామారావు రాజకీయ వారసునిగా ఆదరించేంతగా ఆయన వ్యవహరిస్తున్నారు. 1999లో తన పాలన పటిమ. వ్యూహాత్మక ఎత్తుగడలతోనే ఆయన తిరిగి అధికారంలోకి వచ్చారు.(ఆ సమయంలో ఆయన బిజెపితో పొత్తుపెట్టుకున్నారు.ఆయనకు వ్యతిరేకంగా లక్ష్మీపార్వతి పార్టీ పెట్టినా, రామారావును గద్దె దించిన అంశాన్ని ప్రచారంలో పెట్టినా చంద్రబాబు అత్యధిక మేజార్టీతో అధికారంలోకి వచ్చారు.2004,2009లో ఆయన పార్టీ ఓటమి పాలైనప్పటికి ఆయన విపక్షనేత సమర్దవంతంగా వ్యవహరించారు.

# పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు శనివారం పోలవరం ప్రాజెక్ట్ , పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. మహారాష్ట్ర జలవనరుల శాఖ కార్యదర్శి సంజయ్ బెల్సా రే, గోదావరి నది నిర్వహణ ఔరంగాబాద్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ తీర్మన్వర్, జలవనరులవిభాగం పుణె చీఫ్ ఇంజనీర్ హనుమంత్ గుణాలే,సీడీఓ నాసిక్ విభాగం చీఫ్ ఇంజనీర్ ఆశీష్ డియోగడే పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమలను సందర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ లో స్పిల్ వే, స్పిల్ వే గేట్లు, ఫిష్ లేడర్, ఎగువ, దిగువ కాఫర్ డామ్స్, డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రాంతం, పోలవరం జల విద్యుత్తు కేంద్రం తదితరాలను వీరు ఆసాంతం పరిశీలించారు.డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, దాని నిర్మాణానికి ఉపయోగించే యంత్రాలు, మెటీరియల్ వివరాలను వారు తెలుసుకున్నారు.

పోలవరం ప్రాజెక్టులో ఫిష్ లేడర్ ప్రత్యేకతను ఏపీ జలవనరుల శాఖ అధికారులు ప్రత్యేకంగా వివరించారు. గోదావరి నదికి వరద సమయంలో పులస చేప వరదకు ఎదురీదుతూ వస్తుందని, ప్రత్యేకంగా ఆ చేపల కోసమే ఫిష్ లేడర్ నిర్మించామని, దేశంలో మరెక్కడా ఇలాంటి నిర్మాణం లేదని మన అధికారులు మహారాష్ట్ర అధికారులకు వివరించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి మహారాష్ట్ర అధికారులు పట్టిసీమ ఎత్తిపోతల పథకం సందర్శించారు. అక్కడ పంప్ హౌస్, ఫోర్ బే లను పరిశీలించారు. గోదావరి నది కి వరద వచ్చే సమయం లో ఆ నీటిని పట్టిసీమ ద్వారా తరలించించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలలు

## - జగ్గయ్యపేట గురుకుల పాఠశాలలో మెగా నేత్ర వైద్యశిబిరం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన, విద్యావిషయాల్లో బోధనలు, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించే రీతిలో శిక్షణలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఎన్‌డిఏ ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, జయప్రద ఫౌండేషన్ చైర్మన్, మాజీఎంఎల్‌సి తొండెపు దశరధజనార్ధన్, టిడిపి జాతీయ కోశాధికారి, ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. జయప్రద ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల సంయుక్త పాఠశాల, కళాశాలలో శనివారం ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. శిబిరంలో దంత, జనరల్ మెడిసిన్, రక్త పరీక్షలను కూడా నిర్వహించి బాలికలు 468 మందికి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు అందజేశారు. అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆదర్శాన్ని అందిస్తున్నాయని, ఇదే స్ఫూర్తితో ఆర్తులను ఆదుకునే సేవా కార్యక్రమాలు కొనసాగించటం అభినందనీయమని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఒక సేవా సంస్థ ద్వారా అద్భుతంగా సేవలు నిరంతరంగా కొనసాగించటం ప్రశంసనీయమని జనార్ధన్‌ను ప్రశంసించారు. కాగా కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె లక్ష్మీ



జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండెపు దశరధజనార్ధన్, వేదికపై ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

శ్రీసుజాత, జయప్రద ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కట్లా వెంకటనరసింహారావు, ట్రస్టు ఆపరేటివ్ ఆఫీసర్ చాముండేశ్వరి, వెలమాటి చంద్రమౌళి, వైవిఎస్ రెడ్డి, డాక్టర్ సుదీప్తి, స్థానిక నేతలు గద్దె రాజ్యలక్ష్మి ,్త, కానూరు కిషోర్, యానాల గోపీచంద్, గింజుపల్లి రమేష్, అమ్మనబోయిన రాణి, నెట్టెం శివరామ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోన దుర్గాపురంలో జనసేన పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుకు చెందిన భూమిలో శనివారం చేపట్టిన ఆక్రమణల తొలగింపు వివాదాస్పదం అయ్యింది. ఇటీవల ఎఫ్‌లైన్‌కు దరఖాస్తు చేసుకోగా దాదాపు 24 మంది 20 సెంట్ల భూమిని ఆక్రమించినట్లు తేలటంతో వారిని ఖాళీ చేయాలని ఉదయభాను కోరగా వారు నెల రోజుల గడువు కోరారు. గడువు ముగిసినా వారిలో స్పందన లేకపోవటంతో శనివారం ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టటంతో నివాసితులు అడ్డుపడ్డారు. తాము నాలుగు దశాబ్ధాలుగా ఇక్కడ నివాసాలు ఏర్పాటుచేసుకున్నామని ఇప్పుడు వెళ్ళిపోమంటే ఎక్కడికి పోవాలంటూ ప్రశ్నించారు. ఈవివాదం జరుగుతున్న సమాచారం తెలుసుకుని రెవిన్యూ సిబ్బంది, పోలీసులు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అక్కడకు చేరుకున్నారు.

# గోమాతల మొర వినేదెవరు?

## గోశాలలో భారంగా సంరక్షణ

**తిరుపతి,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సకలదేవతాస్వరూపాలుగా భావించి గోమాతలను పూజించే హిందూ సాంప్రదాయంగా అనాదిగా వస్తోంది.ఇప్పుడు ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని ఎస్వీ గోశాలలో గత కొంతకాలంగా నెలకొన్న అక్రమాలతో,గోవుల మరణాలతో గోమాతల మొర వినేదెవరనేది?ఇప్పుడు గోసంరక్షకులు, శ్రీవారి భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. గోశాలలో 3వేల వరకు పలు రకాల గోవులు ఉన్నాయి. వీటిల్లో 550వరకు నాణ్యమైన,ఉన్నతజాతి దేశవాళీ ఆవులు సాహివాల్, గిర్,కాంకీర్ జాతుల ఆవులు గుజరాత్,పంజాబ్, రాజస్థాన్ నుండి గోశాలకు తీసుకువచ్చారు. గోప్రేమికులు దాతలుగా వీటిని విరాళాల రూపంలో అందించారు. ఈ గోవుల నుండి రోజువారీగా 1,500లీటర్ల పాలు సేకరించి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి కైంకర్యాలకు వినియోగిస్తున్నారు. గోశాలలో గోవుల సంరక్షణకు 250మంది వరకు సిబ్బంది సేవలందిస్తున్నారు.అయితే ఇక్కడ గోవులకు ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం మూడుపూటలా పచ్చిగడ్డి, దాణా, పౌష్టికాహారమైన దాణా అందిస్తున్నారు. గోశాలలోనే దాణా తయారుచేసే యంత్రాలను నెలకొల్పారు. గతంలోనూ గోశాలలో వయోభారం, వ్యాధుల బారినపడి ప్రతినెలా గోవులు మరణించిన ఘటనలు ఉన్నాయి. అప్పట్లోనూ ఈ ఉదంతం వెలుగుచూడలేదు.పైగా దేశవాళీ ఆవుల పేరుతో గత ఐదేళ్ళలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ట్రస్ట్‌బోర్డు పెద్దలు కూడా స్వదేశీ ఆవులను తీసుకువచ్చి గోశాలలో సంరక్షణ చేస్తున్నారు. గత ఐదేళ్ళలోనూ ఆవులు మృతి చెందాయనేది ఇటీవల టిటిడి ఇఒ శ్యామలరావు, గోశాల మేనేజర్ మీడియాకు అధికారికంగా లెక్కలు వెల్లడించారు. 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండటం, టిటిడి ట్రస్ట్‌భోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్‌నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్‌నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15,సెప్టెంబర్‌లో 21గోవులు, అక్టోబర్‌లో 19గోవులు, నవంబర్‌లో 13,డిసెంబర్‌లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాదుల కారణంతో 191 గోవులు మృతి చెందాయని వివరణ ఇచ్చారు. ఏటా 5వేలకోట్ల రూపాయలుపైగా వార్షిక బడ్జెట్ ఆదాయం ఉన్న టిటిడి ధార్మికసంస్థలో ప్రత్యేకంగా తిరుపతి,తిరుమలలోని గోశాలలో దేశీయగోవులు, ఇతర రకాల గోవుల సంరక్షణ భారంగా మారిందా?అనే అనుమానాలు కూడా ఇప్పుడు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ కారణంగానే గోవులు మరణిస్తున్నా వాటికి అవసరమైన వైద్యం, మందులు ఎందుకు అందుబాటులో లేకపోతోందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. టిటిడి గోవుల సంరక్షణకు ప్రత్యేకంగా ఎస్వీ గోసంరక్షణట్రస్ట్ కూడా నిర్వహిస్తోంది. ఈట్రస్ట్‌కు గోప్రేమికులు, దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. దీనిద్వారా వచ్చే వడ్డీతో గోవుల సంరక్షణ మరింత సులభమే అవుతుంది. అయితే ఎస్వీ గోశాలలో గోవుల సంరక్షణలో లోపాలు ఏమిటన్నది ఇప్పుడు అందరిలోనూ నెలకొన్న అనుమానాలు. గోశాలలో ఉన్న గోవులు,దేశీయ జాతి ఆవులు ఆరోగ్యంగానే ఉన్నాయా?అనే సంశయం నెలకొంది. గోవులకు అందిస్తున్న దాణా కూడా నాసిరకంగా ఉందనేది విమర్శలు. గత ఐదేళ్లలో కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపడ్డదాణా అందించారని ఇటీవల టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. గత ఐదేళ్ళలో చనిపోయిన గోవుల వివరాలను కూడా నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి తీసుకోలేదు.

# జెఇఇ మెయిన్-2025లో కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల అఖండ విజయం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 పోటీ పరీక్షా ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీలలో మొదటి 100 లోపు 9 ర్యాంకులు సాధించారని స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్ హేమంత్ అభిరామ్ ఆలిండియా 18వ ర్యాంకు, వై జశ్వంత్ చౌదరి 22వ ర్యాంకు, ఎల్ చెర్విత 22వ ర్యాంకు సాధించారని ప్రకటించింది. మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 18, 22, 22, 26, 31, 34, 53, 60, 74 వంటి 9 ర్యాంకులు సాధించారని.. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

# కూతురి మామతో తల్లి పరార్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19:** కూతురు మామగారితో కలిసి ఒక మహిళ పారి పోయింది. ఇంట్లోని నగలు, నగదు, ఇతర విలువైన వస్తు వులను వెంట తీసుకెళ్లింది. భర్త ఫిర్యాదుతో పోలీ సులు కేసు నమోదు చేశారు. పారిపోయిన వారికోసం వెతుకు తున్నారు.




# శ్రీచైతన్య సెన్సేషనల్ హ్యాట్రిక్ రికార్డ్

### జెఇఇ మెయిన్ ఫలితాల్లో 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో రెండు ఫస్ట్ ర్యాంకులు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** జెఈఈ మెయిన్-2025 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. ఒక్క తెలుగు రాష్ట్రాల నుండే 300కి 300 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ ర్యాంక్ వంగా అజయ్ రెడ్డితోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో దేవ్‌దత్త మజ్హి ఫస్ట్ ర్యాంక్, తోష్నివాల్ శివేన్ 9వ ర్యాంక్, శక్షం జిందాల్ 10వ ర్యాంక్‌తోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10 లోపు 4 ర్యాంకులు, 100 లోపు 27 ర్యాంకులు, 1000 లోపు 150 పైగా ర్యాంకులు, ఆల్ కేటగిరిలో 10లోపు 10 ర్యాంకులూ సాధించి రికార్డ్ సృష్టించింది శ్రీచైతన్య. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల నుండి ఒకే సంవత్సరం జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులతో హ్యాట్రిక్ రికార్డులు. గత మూడు సంవత్సరాలలో తెలుగు రాష్ట్రాల నుండి వరుసగా జెఈఈ మెయిన్‌లో 300కి 300 మార్కులు సాధిస్తూ హ్యాట్రిక్ రికార్డ్ సృష్టించిన ఘనత ఒక్క శ్రీచైతన్యకే సాధ్యమయిందని, ఒకే సంవత్సరం మూడు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఓపెన్ కేటగిరిలో మూడు ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో హ్యాట్రిక్ రికార్డుల ఘనత కూడా శ్రీచైతన్యదే అని, ఇంతటి ఘన విజయాలకు కారణమైన శ్రీచైతన్య అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్లైన్ యాప్, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# 21 నుండి రైతు మహోత్సవం

## వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** తెలంగాణలో రైతు మహోత్సవాన్ని నిర్వహించాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నట్టు వ్యవసాయశాఖ సంచాలకుడు డాక్టర్ బీ గోపీ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఆయన వీటి వివరాలను తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని స్థానిక జీజీ కాలేజీ గ్రౌండ్స్‌లో 21న జరిగే మహోత్సవాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో సుమారు 150 స్టాల్స్ ఏర్పాటుచేయనున్నట్టు వెల్లడించారు. తెలంగాణతో పాటు, ఇతర రాష్ట్రాల రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ఈ రైతు మహోత్సవ ప్రదర్శనలో ఉంచనున్నట్టు వెల్లడించారు.

# వేరుశనగ కొనుగోళ్లలో దళారుల హవా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో రైతులు కష్టించి పండించిన వేరుశనగ పంట దళారుల పాలవుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాక్ చేసుకున్న కొందరు వ్యాపారులు తిరిగి వారి పేరిటే దర్జాగా పంటను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వేరుశనగ రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు తెలంగాణ సర్కార్ నాఫెడ్ ద్వారా మార్క్ఫెడ్ను రంగంలోకి దించింది. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. క్వింటాల్కు రూ.6,783 కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో రైతుల కంటే ఎక్కువగా వ్యాపారులు వేరుశనగ అమ్ముకొని లాభపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వేరుశనగ పంటను రైతుల పేరు మీద తిరిగి అమ్ముకుంటున్నారు. దాదాపు 90 శాతం మంది రైతులు వేరుశనగను మార్కెట్లో అమ్ముకోగా, ఆలస్యంగా సాగు చేసిన రైతులు మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పంటను తెచ్చారు. క్వాలిటీ బాగా లేదని రైతులకు ధర తగ్గిస్తున్న కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, దళారులు తెస్తున్న వేరుశనగకు మాత్రం ఫుల్ రేట్ చెల్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

# ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్

## టాప్ 20లో ఆరు ర్యాంకులు నారాయణకే సొంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జెఇఇమెయిన్- 2025 ఫలితాలలో టాప్ ర్యాంకులతో నారాయణ విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9 వంటి 10లోపు 2 అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూరనారాయణ, పి శరణినారాయణ, రమా నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో బణి బ్రత మాజీ 1వ ర్యాంకు, టి శివెన్ వికాస్ 9వ ర్యాంక్, సౌరవ్ 12వ ర్యాంక్, అర్చిస్మాన్ నంది 13వ ర్యాంక్, సన్నధ్య షరాఫ్ 19వ ర్యాంక్, ఆయుష్ సింఘాల్ 20వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 9, 12, 13, 19, 20, 21, 22, 24, 25, 26, 36, 36, 45, 47, 59, 60, 67, 67, 80, 81, 84, 86, 87, 95 25 25 1000 5 165 ర్యాంకులతో నారాయణ విజయప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్లు తెలిపారు. ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 2, 2, 2, 4, 4, 7, 7, 7, 7, 9, 9, 10 వంటి 10 లోపు 13 ర్యాంకులతో పాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100 లోపు 94 ర్యాంకులు, 1000 లోపు 750 ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమా నారాయణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల్లో ఓపెన్ కేటగిరీలో 3 సార్లు (2020, 2021, 2025) ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ కమిట్‌మెంట్‌కి ఈ రికార్డులే నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా 100 పర్సంటైల్ సాధించిన వారు 24 మంది ఉండగా, వారిలో 8 మంది (33శాతం) నారాయణ విద్యార్థులు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ జేఈఈ మెయిన్ కలలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, పోటీరారని మరోసారి నిరూపించామన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 14.75 లక్షల మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్ష రాయగా, వారిలో సామాజిక వర్గాల వారీగా, రిజర్వేషన్లకు అనుగుణంగా కేవలం 2.50 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత కల్పిస్తారని తెలిపారు. ఈ పరీక్షా ఫలితాలలో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 300/300 మార్కులు సాధించిన విద్యార్థులు వారిలో ఒకరు తెలుగు రాష్ట్రాలకు చెందిన నారాయణ విద్యార్థి కావటం ఎంతో గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చండీగఢ్, తమిళనాడు, గుజరాత్, వెస్ట్ బెంగాల్, ఉత్తరప్రదేశ్) నారాయణ విద్యార్థులే టాపర్స్‌గా నిలవటం నారాయణ ఘనతకు నిదర్శనంగా పేర్కొన్నారు




## వేరుశనగ కొనుగోళ్లలో దళారుల హవా

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో రైతులు కష్టించి పండించిన వేరుశనగ పంట దళారుల పాలవుతోంది. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి స్టాక్ చేసుకున్న కొందరు వ్యాపారులు తిరిగి వారి పేరిటే దర్జాగా పంటను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. వేరుశనగ రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించేందుకు తెలంగాణ సర్కార్ నాఫెడ్ ద్వారా మార్క్ఫెడ్ను రంగంలోకి దించింది. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. క్వింటాల్కు రూ.6,783 కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. ఈ కేంద్రాల్లో రైతుల కంటే ఎక్కువగా వ్యాపారులు వేరుశనగ అమ్ముకొని లాభపడుతున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వేరుశనగ పంటను రైతుల పేరు మీద తిరిగి అమ్ముకుంటున్నారు.


### చేనేత చీరెలో మెరవనున్న అందగత్తెలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 19: చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మిస్ వరల్డ్ పోటీదారులు చేనేత వస్త్రాలు ధరించేలా ఏర్పాట్లు చేసింది. ఈ పోటీలలో చేనేత థీమ్ ప్రత్యేకంగా నిలువనున్నట్లు సమాచారం.

# ఆరెంజ్ ఆర్మీకి కఠిన పరీక్షే

## 7 మ్యాచ్‌లకే సీన్ రివర్స్

## ప్లే ఆఫ్స్‌కు పెరిగిన గ్యాప్

## హ్యాట్రిక్ ఫెల్యూర్స్‌తో సన్‌రైజర్స్




**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, 18వ సీజనులో ఇకపై హైదరాబాద్ జట్టు కఠినమైన మ్యాచ్‌లను ఎదుర్కోనుంది. మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే మొత్తంగా ఏడు మ్యాచ్‌ల విజయంతో సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ బర్త్‌కి ఢోకా లేనట్లే. ఇప్పటి వరకూ ఏడు మ్యాచ్‌లు ఆడిన సన్ రైజర్స్ వాటిలో కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ ప్రస్తుత ఐపీఎల్‌లో హ్యాట్రిక్ ఓటములను చవిచూడటంతో పేల వమైన నికర రన్ రేట్ 1.217తో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది.

దీంతో హైదరాబాద్ ప్లే ఆఫ్ ఆశలు సజీవంగా ఉన్నా మిగతా మ్యాచ్‌ల పరిస్థితి చూస్తే కఠిన పరీక్ష తప్పదు. కనీసం మిగిలిన ఐదు మ్యాచ్‌లలో విజయాలు సన్‌రైజర్స్‌కు అవసరం. మొత్తంగా ఆరు గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి నట్లే. అయితే, మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే 7 విజయాలతో బర్త్‌కి ఢోకా లేనట్లే. మూడు కంటే ఎక్కువ ఓటములు ఎదురైతే మాత్రం బ్యాగ్‌లు సర్దుకోవాల్సిందే. సన్ రైజర్స్ హైదరాబాద్ తమ మిగిలిన 5 లీగ్ మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే, 18 పాయింట్లతో ఈసీజన్‌ను ముగిస్తుంది. ప్లే ఆఫ్ స్థానాన్ని దక్కిం చుకోవాలంటే ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచే అవకాశాలు ఉంటాయి. మొత్తంగా 6మ్యాచ్‌లను గెలవ డం ద్వారా సీజన్‌ను 16 పాయింట్లతో ముగిస్తుంది. దీంతో అర్హత సాధించడానికి బలమైన అవకాశం లభిస్తుంది. అదే 14 పాయింట్లు సాధిస్తే సన్ రైజర్స విధి నెట్ రన్ రేట్‌తో పాటు, ఇతర జట్లపై ఆధారపడి ఉంటుంది. టాప్ 4లోకి ప్రవేశించాలనే హైదరాబాద్ ఆశలు నిజం కావాలంటే, ప్రస్తుత నెట్ రన్ రేట్ 1.217 ను మెరుగుపరచడం కీలకం. ఆరెంజ ఆర్మీ మిగిలిన మ్యాచ్‌లలో ఆధిపత్యం చెలాయించి 12 పాయింట్లతో సీజన్ ముగించినా, నెట్ రన్ రేట్ బాగుంటే మాత్రం హైదరాబాద్ జట్టు సేఫ్ జోన్‌లో ఉన్నట్లే. ఇప్పటి నుంచి హైదరాబాద్ మూడు మ్యాచ్‌ల కంటే ఎక్కువ ఓడిపోతే ప్లే ఆఫ్ పోటీ నుంచి తప్పుకుంటారు. అత్యంత పోటీతత్వం ఉన్న ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అర్హత సాధించడానికి 10 పాయింట్లు సరిపోవు. సన్ రైజర్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్, కోల్‌కత్తా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ జట్లకు సొంత మైదానంలో ఆతిథ్యం ఇవ్వనుంది. ఇవన్నీ గెలవాల్సిన మ్యాచ్‌లే. రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో కావ్యమారన్ స్టాండ్స్‌లోఉండటం వల్ల జట్టులో ధైర్యం, ప్రదర్శన పెరుగుతుందని అశించినా, లాభం లేకపోయింది.










Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.